Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు


The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION
The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 230 | హైదరాబాద్ | శుక్రవారం 03 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## 10 ఏళ్లలో 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులు

17 రంగాల్లో 120కి పైగా ఒప్పందాలు

జపాన్ ప్రధాని సనాయే తకైచి నా చెల్లెలు

ఇరు దేశాల మధ్య కొత్త అధ్యాయం

ఇండో ఉమ్మడి అభివృద్ధే మా లక్ష్యం

తొలిసారిగా రక్షణ ప్రాజెక్టుపై సంతకాలు

భారత్-జపాన్ బయోగ్యాస్ కార్యక్రమం

ప్రధాని నరేంద్ర మోదీ

భారత్ వృద్ధిని పరుగెత్తిస్తున్న మోదీ: తకైచి



# సవాల్.. ప్రతి సవాల్!

## నిజంగా చర్చకు వచ్చేనా?.. తాజాగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

పొలిటికల్ మైండ్ గేమ్‌గా మారిన తీరు

ఒకరిపై మరొకరు విమర్శనాస్త్రాలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

'దమ్మొంటే బహిరంగ చర్చకు రాగా.. ప్లేస్ నువ్వు చెప్పినా సరే.. ఏ సెంటర్‌కు రమ్మంటే ఆ సెంటర్‌కు వస్తా..' సినిమా తరహా ఈ డైలాగ్ రాజకీయాల్లోనూ తరచూ వినపడుతుంటుంది. అధికార పార్టీకి సవాళ్లు విసరడం విపక్షాలు తరచూ చేసే పనే. సవాల్ అందుకున్న వారు సైతం సై అంటే సై అనడమూ తెలిసిందే. కానీ.. ఏ ఒక్క సవాల్ కూడా ఇప్పటి వరకు సరైన చర్చకు దారి తీయలేదు. తాజాగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య చర్చ విషయం రచ్చగా మారింది. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడానికి పరిమితం అయింది. రాష్ట్ర అప్పుల భారం, గురుకుల పాఠశాలల టెండర్లలో అవకతవకలపై బుధవారం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు పరస్పరం విసురుకున్న సవాళ్లు.. గురువారం నాటికి రాజకీయ ప్రదర్శనలుగా మారాయి.

### చర్చ కంటే రచ్చే ఎక్కువ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు చర్చకు రెడీ అని తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ మంత్రులు.. గన్ పార్క్ వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరుకున్నారు. జూపల్లి విసిరిన సవాల్ మేరకు బీఆర్ఎస్ నేతలు, తాము చర్చకు సిద్ధమని ప్రకటిస్తూ గురువారం ఉదయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అటు కాంగ్రెస్ నేతలు, మంత్రులు అమరవీరుల స్తూపం వద్ద మోహరించారు. అయితే, ఈ ఇరువర్గాల శ్రేణులు భారీగా తరలిరావడంతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్, గన్ పార్క్ పరిసరాలు పొలిటికల్ జాతరను తలపించాయి. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తలు పోటీపోటీగా నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పొలిటికల్ డ్రామా అంతా చూస్తే, ఇరు పార్టీలకు నిజంగా

- మిగతా 2వ పేజీలో

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలివ్వాల్సిందే



ఉద్రిక్తతకు దారి తీసిన భూ పోరాటం

తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు

కె.కవిత అరెస్టు

బొడ్రాయి వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న కవిత

బోడుప్పల్, బొల్లారం: తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన భూ పోరాటం ఉద్రిక్తతకు దారి తీసింది. ఉద్యమంలో అమరులైన కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకోవడంతో పాటు నివాస స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. గురువారం కార్యకర్తలతో కలిసి కవిత హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌కు చేరుకోగా అనుమతి లేదంటూ పోలీసులు తిప్పి పంపారు. దీంతో బోడుప్పల్‌వైపు తరలివెళ్లారు. బొల్లిగూడెం సమీపంలోని పెద్దకంచె ప్రాంతానికి కార్యకర్తలతో చేరుకోగానే.. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పిస్తానంటూ కారు నుంచి దిగిన కవిత.. బొడ్రాయి

- మిగతా 2వ పేజీలో



## కీవ్‌పై రష్యా భీకర దాడులు

74 క్షిపణులు, 496 డ్రోన్ల ప్రయోగం

18 మంది దుర్మరణం,

90 మందికి పైగా గాయాలు

భూగర్భ ప్రాంతాల్లోకి ప్రజల పరుగులు

కీవ్, జూలై 2: రష్యా చమురు కేంద్రాలపై ఉక్రెయిన్ జరిపిన దాడులకు ప్రతీకారంగా, రష్యా ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై బుధవారం రాత్రంతా 11 గంటల పాటు డ్రోన్, క్షిపణులతో విరుచుకుపడింది. 74 క్షిపణులు, 496 డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడుల్లో నగరంలో ఏడేళ్ల బాలిక సహా 18 మంది పౌరులు మరణించారు. 90 మందికి పైగా గాయపడ్డారు. అధికారులు వైమానిక దాడుల హెచ్చరికలు జారీ చేయడంతో, రాత్రిపూట

- మిగతా 2వ పేజీలో



## విధిలేక వీబీ జీరాంజీ అమలు

గత్యంతరంలేని పరిస్థితుల్లోనే ఆ నిర్ణయం.. దీనిపై న్యాయపోరాటం

ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికీ అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల బలోపేతానికి 6,278 పోస్టులు

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు మొదటి దశకు పరిపాలన అనుమతులు

జిల్లాల్లో భారీగా గోదాముల నిర్మాణం.. రాష్ట్ర మంత్రివర్గంలో కీలక నిర్ణయాలు

## 'మూసీ'పై వాడీవేడి చర్చ

నదిలోకి మంచినీళ్లు ఎక్కడి నుంచి వస్తాయన్న ఉత్తమ్

ప్రతిపక్షాల్లా మాట్లాడితే

ఎలాగన్న మరో సీనియర్ మంత్రి

ప్రాజెక్టుపై సమగ్రంగా వివరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సాగునీటి ప్రాజెక్టుల సవరించిన అంచనాల ఫైళ్లు రాలేదన్న ఉత్తమ్

17న క్యాబినెట్‌లో ముఖ్య ఎజెండాగా చర్చిద్దామన్న సీఎం



హైదరాబాద్: మూసీ పునరుజ్జీవం పనులతోపాటు సాగునీటి ప్రాజెక్టుల సవరించిన అంచనాలపై మంత్రివర్గ సమావేశంలో వాడీవేడి చర్చ జరిగినట్లు తెలిసింది. గురువారం మంత్రివర్గ సమావేశంలో మూసీ ప్రాజెక్టు మొదటి దశ అంచనాల ఆమోదం ఎజెండా వచ్చిన సమయంలో... మూసీకి మంచినీళు ఎక్కడి నుంచి వస్తాయంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించినట్లు తెలిసింది. "ఈ పథకానికి నీటిని ఎక్కడి నుంచి

- మిగతా 2వ పేజీలో



## టవరెక్కిన ప్రేమికులు

ఎంపైర్ స్టేట్ బిల్డింగ్‌పై ప్రేమ ప్రపోజ్

అరెస్టు చేసిన పోలీసులు

న్యూయార్క్, జూలై 2: నగరంలో ఓ ప్రేమజంట అతిపెద్ద ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ 443 మీటర్ల ఎత్తులో ఉన్న టవర్‌పైకి ఎక్కారు. అక్కడ ప్రేమికుడు ప్రేమికురాలితో తన ప్రేమను వ్యక్తపరుస్తూ ప్రపోజ్ చేశాడు. ఆమెకు ఉంగరం తొడిగాడు, టవర్‌పై నుంచి కిందకు దిగే ముందు ముద్దు పెట్టుకున్నాడు. ఇవాన్, ఏంజెలా నికోలవ్ అనే ఇద్దరు ప్రేమికులు ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ ఎక్కి పది నిమిషాలు అక్కడే ఉన్నారు. నల్లని దుస్తులు ధరించిన వీరిద్దరూ ఒక బ్యానర్‌ను ప్రదర్శించారు. దానిపై 'అధికార దాహాన్ని ప్రేమకున్న శక్తి అధిగమించినప్పుడు ప్రపంచంలో శాం తి విలసిల్లుతుంది' అని రాసి ఉంది. భవనంపై నుంచి కిందకు వచ్చిన వీరిని పోలీసు లు అదుపులోకి తీసుకున్నారు.



## 20 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి

ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ఉద్యోగార్థుల భేటీలో కేటీఆర్

కేటీఆర్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతున్న పోలీసు ఉద్యోగ అభ్యర్థులు

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 20 వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో

- మిగతా 2వ పేజీలో

# లీడర్ కాదు.. బ్రోకర్!



సివిల్ సప్లయ్‌లో ఒకరి దందా

అన్ని తానై చక్రం తిప్పుతున్న నాయకుడు

అధికార పార్టీ పేరిట అక్రమాలు

అండగా అధికారులు..

ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులోనే..

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)

ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ చేయమని రైస్ మిల్లర్లకు ఇస్తే.. ఓ నాయకుడు ఆ బియ్యాన్ని బుక్కి దర్జాగా పొట్టపెంచుకుంటున్నాడు. గతంలో రైస్ మిల్లర్ అసోసియేషన్‌లో ఓ పదవి వెలగబెట్టిన ఆ నాయకుడు ఇప్పుడు అధికార పార్టీ నేతనంటూ.. అధికారులు.. రైస్ మిల్లర్లు అందరూ తన వాళ్లే నంటూ అక్రమ దందాకు తెరలేపాడు. అందిన కాడికి దండుకుంటూ ఇటు ప్రభుత్వానికి.. ఇటు తనను నమ్మిన రైస్ మిల్లర్లను నిండా ముంచుతున్నాడు. గతంలో రైస్ మిల్లర్ అసోసియేషన్‌లో పదవి వెలగబెట్టిన సమయంలోనే లేవీ బియ్యాన్ని విదేశాలకు అమ్ముకుని సొమ్ము చేసుకున్న సదరు నేత ఇప్పుడు అధికార పార్టీ నాయకుడినంటూ దళారీ అవతారమెత్తి అక్రమాలకు పాల్పడుతున్నాడు.

### పార్టీలు మారి..

సివిల్ సప్లయ్ శాఖ అధికారిక కార్యకలాపాల్లోనూ చేయి చేసుకుంటున్న సదరు నాయకుడు గతంలో అధికారంలో ఉన్న పార్టీలో ఉండి అక్రమాలకు పాల్పడ్డాడు. ఇప్పుడు ప్రభుత్వం మారిన తర్వాత తన అక్రమాలు ఎక్కడ బయటపడుతాయన్న ఆందోళనతో వెంటనే అధికార పార్టీలో చేరిపోయాడు. ఇక తనకు అడ్డే లేదని భావిస్తున్న ఆ నాయకుడు తాను గతంలో అక్రమాలకు పాల్పడిన సివిల్ సప్లయ్ శాఖతో ఎలాంటి సంబంధం లేకున్నా.. ఇటు

- మిగతా 2వ పేజీలో

## కీవ్‌పై రష్యా భీకర దాడులు

(మొదటి పేజీ తరువాయి)

గంటల తరబడి ఉక్రెయిన్ రాజధానిలో భారీ పేలుళ్లు సంభవించాయి. చాలా మంది భూగర్భ ప్రాంతాల్లోకి వెళ్లి తలదాచుకున్నారు. తెల్లవారినప్పటికీ కూలిపోయి, కాలిపోయిన అపార్ట్మెంట్ భవనాల శిథిలాల కింద బాధితుల కోసం అత్యవసర సిబ్బంది వెతుకుతూనే ఉన్నారు. ఉక్రెయిన్ సుదూర దాడులకు ప్రతిస్పందనగా ఈ ఘోరమైన బాంబు దాడి జరిగిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కీవ్ నగరంలో ఇది ఒక 'భయానక రాత్రి' అని ఉక్రెయిన్ అగ్రశ్రేణి దౌత్యవేత్త పేర్కొన్నారు. ఈ దాడుల్లో కీవ్‌లో 18 మంది మరణించారని అత్యవసర సేవల విభాగం తెలిపింది. 90 మందికి పైగా గాయపడ్డారని కీవ్ మేయర్ విటాలి క్లిట్‌ష్కో తెలిపారు. రష్యా కీవ్ నగరంపై జరిపిన దాడిని జర్మనీ సహా పలు దేశాలు ఖండించాయి.

## సవాల్.. ప్రతి సవాల్!

(మొదటి పేజీ తరువాయి)

చర్చ జరగడం కంటే, మీడియా ముందు తామే హీరో లమని నిరూపించుకోవడమే ముఖ్య లక్ష్యంగా కనిపించింది. కాంగ్రెస్ నేతలు గన్ పార్క్ వద్ద కూర్చుని బీఆర్ఎస్ రాలేదని విమర్శలు గుప్పిస్తే.. బీఆర్ఎస్ నేతలు తాము వస్తుంటే పోలీసులతో అరెస్ట్ చేయించారని ఎదురుదాడికి దిగారు. ప్రజలకు అసలు విషయాలు తెలియజేయాలనే తపన కంటే.. తాజా రాజకీయాల్లో ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకే ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లను వాడుకున్నారనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఈ సవాళ్లు కేవలం పొలిటికల్ షోలకే పరిమితమయ్యాయి తప్ప నిజమైన చర్చా వేదిక వరకూ రాలేకపోయాయి.

### గతంలోనూ...

గతంలోనూ కేటీఆర్ వర్సెస్ బండి సంజయ్, లేదా కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ ల మధ్య ఇలాంటి వందలాది సవాళ్లు వచ్చాయి. గన్ ఫౌండ్రి అమరవీరుల స్థూపం సాక్షిగా ప్రమాణాలు, యాదగిరిగుట్టలో తడి బట్టలతో సవాళ్లు వంటివి తెలంగాణ సమాజం చాలానే చూసింది. కానీ తీరా ఆ రోజు వచ్చేసరికి.. పోలీసులు అనుమతి ఇవ్వలేదు , ప్రతిపక్షం పారిపోయింది, అధికార పక్షం హౌస్ అరెస్టులు చేయించింది అనే సాకులతో ఇరుపక్షాలూ పక్కకు తప్పుకుంటాయి. రాజకీయ పార్టీలకు నిజంగానే తమ వాదనల్లో నిజాయితీ ఉంటే, రాష్ట్ర అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే తపన ఉంటే.. దానికి వీధులు, పార్టీ ఆఫీసులు వేదికలు కావు. ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన వేదిక శాసనసభ . అసెంబ్లీ వేదికగా ఇరుపక్షాలూ పూర్తి స్థాయి శ్వేతపత్రాలు , అధికారిక గణాంకాలతో సమగ్రంగా చర్చించాలి. సభలో ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పే వీలుంటుంది.. ప్రతిపక్షానికి కూడా లైవ్ టెలికాస్ట్ ద్వారా తమ గళాన్ని వినిపించే పూర్తి సమయం, హక్కు ఉంటుంది. సభను పక్కనబెట్టి రోడ్లపై, ప్రెస్ మీట్లలో సవాళ్లు విసురుకోవడం వల్ల కాలయాపన తప్ప మరేమీ ఉండదు.

## లీడర్ కాదు.. బ్రోకర్!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో.. అటు రైస్ మిల్లర్లతో ఉన్న పరిచయాలను ఆసరాగా చేసుకుని వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నాడు.

### కేసులు మాఫీ చేయిస్తానని..

వాస్తవానికి ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని బియ్యం మార్చి ఇచ్చేందుకు రైస్ మిల్లర్లకు కేటాయిస్తుంది. ఇలా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు రైస్ మిల్లులకు సివిల్ సప్లయ్ అధికారులు ధాన్యాన్ని కేటాయించారు. సమయంలోగా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని మర ఆడించి ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలి. అయితే, 2022-23 సంవత్సరానికి సంబంధించి అధికారులు కస్టమ్ మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు కేటాయించారు. అయితే, రూ. 7500 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి తిరిగి చెల్లించకుండా విదేశాలకు విక్రయించుకున్నారు. దీంతో ప్రభుత్వం ఆయా రైస్ మిల్లులను డిఫాల్టర్ లిస్ట్‌లో పెట్టి కేసులు నమోదు చేసింది. ఇది ఆ నాయకుడికి వరంగా మారింది. అప్పటి కేసులను మాఫీ చేయిస్తానంటూ మిల్లర్ల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడ్డాడు. అందులో అధికారులకు వాటాలు అందిన క్రమంలో వారు రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోకుండా మీన మేషాలు లెక్కిస్తున్నట్లు సమాచారం. సదరు నాయకుడితో కుమ్మక్కైన అధికారులు రైస్ మిల్లర్ల దందాను చూసీ చూడనట్లు వదిలేయడంతో ఆ నాయకుడి ప్రాద్బలంతో డిఫాల్టర్‌గా ఉన్న రైస్ మిల్లులకూ మళ్లీ ధాన్యం కేటాయించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రభుత్వం స్పందిస్తేనే..

కరీంనగర్ జిల్లా సివిల్ సప్లయ్ శాఖలో అన్ని తానై వ్యవహరిస్తున్న ఆ నాయకుడి విషయంలో ప్రభుత్వం స్పందించి విచారణ జరిపితే అన్ని నిజాలు బయటకు వస్తాయని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ రైస్ మిల్లర్ అభిప్రాయపడ్డారు. కేసులు మాఫీ చేస్తామని రైస్ మిల్లర్ల నుంచి భారీ వసూళు చేసి, అందులో అధికారులకు వాటాలు పంచడం వల్లే వారు రైస్ మిల్లర్లపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అంటున్నారు.

## 20 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు ఉద్యోగాల అభ్యర్థులు గురువారం కేటీఆర్‌తో సమావేశమయ్యారు. అనంతరం కేటీఆర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. "పోలీసు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం రెండున్నరేళ్లుగా కోచింగ్ తీసుకుని సిద్ధమైతే.. ప్రభుత్వం తూతూ మంత్రంగా నోటిఫికేషన్ వేసి చేతులు దులుపుకొనే కుట్ర చేస్తుంది. రాష్ట్రంలో 20 వేల పోలీసు ఉద్యోగ ఖాళీలుంటే.. కేవలం 5 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ వేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మీరు ఒకసారి దిల్‌సుఖ్‌నగర్‌కు రావాలి. మాకు మద్దతు ఇవ్వాలి" అని పోలీసు ఉద్యోగాల అభ్యర్థులు.. కేటీఆర్‌ను కోరారు. తప్పకుండా వచ్చి మద్దతు ఇస్తామని, ప్రభుత్వం పూర్తి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చేలా ఒత్తిడి పెంచుతామని కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలివ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

వద్ద బోనం సమర్పించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితను అదుపులోకి తీసుకొని బొల్లారం ఠాణాకు తరలించారు. అక్కడ ఆమె మీడియాతో మాట్లాడారు. 'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే. ఉద్యమకారులకు మద్దతుగా నిరసన తెలిపితే అరెస్టు చేయడం విచారకరం. 250 గజాల ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇచ్చి, అమరుల కుటుంబాలను ఆదుకుంటామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది' అని పేర్కొన్నారు.

### మా భూములే దొరికాయా?: దళితులు

భూ పోరాటానికి మా భూములే దొరికాయా? అంటూ బోడుప్పల్ దళితులు కవితకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమంలో అమరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని, అది బోడుప్పల్ నుంచే ప్రారంభిస్తున్నామని కవిత పేర్కొనడంపై అభ్యంతరం తెలిపారు. తమ భూముల జోలికి వస్తే దళిత జాతి మొత్తం ఏకమై పోరాటం చేస్తుందని బోడుప్పల్ దళితులు హెచ్చరించారు.

# విధిలేక వీబీ జీరాంజీ అమలు

## గత్యంతరంలేని పరిస్థితుల్లోనే ఆ నిర్ణయం.. దీనిపై న్యాయపోరాటం

**ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికీ అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం**

**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల బలోపేతానికి 6,278 పోస్టులు**

**మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు మొదటి దశకు పరిపాలన అనుమతులు**

**జిల్లాల్లో భారీగా గోదాముల నిర్మాణం.. రాష్ట్ర మంత్రివర్గంలో కీలక నిర్ణయాలు**

హైదరాబాద్: గత్యంతరం లేని పరిస్థితుల్లోనే తెలంగాణలో 'వీబీ జీరాంజీ' చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అయినా ఈ చట్టంపై సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేయాలని తీర్మానించింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు మొదటి దశ పనులకు మంత్రిమండలి పరిపాలన అనుమతులకు పచ్చజెండా ఊపింది. టిమ్స్‌తోపాటు వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల బలోపేతానికి అవసరమైన వైద్యులు, ఇతర మానవ వనరుల నియామకాలకు ఆమోదముద్ర వేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మంత్రివర్గం సమావేశమైంది. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. "కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ జీరాంజీ చట్టాన్ని తెలంగాణలో అమలు చేసే అంశంపై రాష్ట్ర క్యాబినెట్ సమగ్రంగా చర్చించింది. రాష్ట్రాలను సంప్రదించకుండానే కేంద్రం తెచ్చిన ఈ చట్టంలో పలు నిబంధనలపై మంత్రివర్గం నిరసన తెలిపింది. అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆధ్వర్యంలో పల్లెల్లోని పేదల సంక్షేమమే లక్ష్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించేలా 2006లో పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ, ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వం... రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలకు భిన్నంగా, ప్రజలు, కూలీలు, పేదల ఆకాంక్షలకు వ్యతిరేకంగా... ఉపాధి హామీ పథకం పేరును మార్చి 'వీబీ జీరాంజీ' పేరిట కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలు అభ్యంతరాలు చెబుతున్నా.. ఒంటెద్దు పోకడలతో కేంద్రం ఈ నెల 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టింది. కూలీలకు ఉపాధి భరోసా కల్పించిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'లో మార్పులు చేయవద్దని ఈ ఏడాది జనవరిలోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయం మంత్రివర్గంలో చర్చకు వచ్చింది. రాష్ట్రంపై ఆర్థిక భారం మోపేలా, ఏకపక్షంగా జీరాంజీని అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం రాజ్యాంగ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాబినెట్ ఉపసంఘం చేసిన పలు సిఫార్సులపైనా మంత్రివర్గం చర్చించింది. ఇతర రాష్ట్రాలన్నీ కొత్త చట్టానికి ఆమోదం తెలిపాయా... లేదా? అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకుంది. అన్ని రాష్ట్రాలూ కొత్త చట్టం అమలుకు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో గత్యంతరం లేని పరిస్థితిలోనే ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలనే ఆలోచనతోనే... ఈ కొత్త చట్టాన్ని 2026 జులై 1 నుంచి రాష్ట్రంలో అమల్లోకి తెచ్చేలా నోటిఫికేషన్ జారీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అయితే, న్యాయపరంగా పోరాటం చేయాలని, కొత్త చట్టంలోని నిబంధనలపై సుప్రీంకోర్టుకు వెళ్లాలనీ, పార్లమెంట్‌లోనూ కేంద్రాన్ని నిలదీయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది" అని పొంగులేటి వివరించారు.

### "లక్షన్నర మంది విద్యా సిబ్బందికి మధ్యాహ్నం భోజనం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనాన్ని... ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి సైతం ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. బోధన సిబ్బందిలో జవాబుదారీతనం పెంచే ఆలోచనలో భాగంగా దాదాపు 1.50 లక్షల మందికి ఈ పథకం వర్తింపజేయనుంది.

### నిమ్స్ స్థాయిలో టిమ్స్ ఆసుపత్రులు...

కొత్తగా అందుబాటులోకి రానున్న టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేసేందుకు భారీ ఎత్తున ఉద్యోగాలను భర్తీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్‌నగర్, ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్‌లతోపాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులను మంజూరు చేసింది. మొత్తం 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో 1,494 రెగ్యులర్, 549 కాంట్రాక్టు, 4,235 ఔట్‌సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. ఈ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్‌ఓసీలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

### సైంటిఫిక్ గోదాములకు భూములు

రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు... సైంటిఫిక్ గోదాముల నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్‌లో 10 ఎకరాలను, వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంటలో 50.04 ఎకరాలను మార్కెట్ రేట్ ప్రకారం కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

హైదరాబాద్ సమీపంలోని గండిపేట మండలం పుప్పాలగూడలో ఒక ఎకరం భూమిని సెబి కార్యాలయ భవనానికి, ఆదిలాబాద్ నగర సమీపంలోని బట్టిసావర్గాంలో ఆదాయపన్ను శాఖ సిబ్బంది గృహాలకు 12 గుంటల స్థలం కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

### 'నవోదయ' భవనాలకు భూములు

జవహర్ నవోదయ విద్యాలయాల భవనాల నిర్మాణానికి... మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లిలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాలను క్యాబినెట్ కేటాయించింది. జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని మంత్రిమండలి నిర్ణయించింది" అని మంత్రి పొంగులేటి వివరించారు.

### మూసీ తొలిదశలో...

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్-1 పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. తొలి దశలో 21 కిలోమీటర్ల పొడవున అభివృద్ధికి రూ.7,345.12 కోట్ల విలువైన పనులను చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి ఈసీ, ఉస్మాన్‌సాగర్ నుంచి మూసీ ప్రవాహాలు ప్రారంభమై... బాపూఘాట్ వద్ద సంగమించే ప్రాంతం వరకు ఈ పనులను చేపడతారు. ఇవి పూర్తయితే మూసీ పరీవాహక ప్రాంతంలోని ప్రజల్లో కొన్ని దశాబ్దాలుగా మురుగు, వరదతో నెలకొన్న అభద్రతాభావం తొలగిపోతుంది. ఆయా పనుల నిర్వహణ కోసం నూతనంగా 147 పోస్టులను క్యాబినెట్ మంజూరు చేసింది. వీటితోపాటు ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బంది డిప్యుటేషన్‌కు సైతం అనుమతించింది.

# 10 ఏళ్లలో 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులు

- 17 వ్యూహాత్మక రంగాల్లో 120కి పైగా ఒప్పందాలు
- జపాన్ ప్రధాని సనాయే తకైచి నా చెల్లెలు
- ఇరు దేశాల మధ్య కొత్త అధ్యాయం మొదలైంది
- ఇండో ఉమ్మడి అభివృద్ధే మా లక్ష్యం
- తొలిసారిగా రక్షణ ప్రాజెక్టుపై సంతకాలు
- భారత్--జపాన్ బయోగ్యాస్ కార్యక్రమం ప్రారంభం
- ప్రధాని నరేంద్ర మోదీ
- భారత్ వృద్ధిని పరుగెత్తిస్తున్న మోదీ : సనాయే తకైచి



న్యూఢిల్లీ, జూలై 2: ఇండియా--జపాన్ మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు మెరుగుపడనున్నాయి. ఈ మేరకు రాబోయే పదేళ్లలో ఇరు దేశాల మధ్య 10 ట్రిలియన్ యెన్ల (దాదాపు రూ.6 లక్షల కోట్ల) పెట్టుబడులు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆర్థిక, ఇంధన భద్రతపై ఉమ్మడి కార్యాచరణను ఇరుదేశాలు సిద్ధం చేశాయన్నారు. తొలిసారిగా రక్షణ సహ- అభివృద్ధి ఒప్పందం ప్రాజె క్టు ఒప్పందంపై సంతకాలు చేశామన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణమే భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమన్నారు. భారత్--జపాన్ బయోగ్యాస్ కార్యక్రమం ప్రారంభిస్తు న్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య కొత్త అధ్యాయం మొదలైందని స్పష్టం చేశారు. గత ఏడాది కాలంలో జపాన్‌తో 17 వ్యూహాత్మక రంగాల్లో 120కి పైగా ఒప్పందాలు కుదిరాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జపాన్ ప్రధాని సనాయే తకైచి 'నా చెల్లెలు' అని మోదీ చెప్పారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని సనాయె తకాచి ఇండియాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రధాని మోదీతో ఢిల్లీలో భేటీ అయ్యారు. అక్కడి హైదరాబాద్ భవన్‌లో 16వ వార్షిక భారత్- శిఖరాగ్ర సమావేశం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయే తకైచితో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తకైచిని తన 'చెల్లెలు'గా అభివర్ణించిన మోదీ, ఆమె భారత పర్యటనతో ఇరు దేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైందని అన్నారు. జపాన్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకురాలిగా, దూరదృష్టి కలిగిన ప్రధానమంత్రిగా తకైచిని మోదీ ప్రశంసించారు. స్వేచ్ఛాయుత, అందరికీ అందుబాటులో ఉండే, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణమైన ఇండో ప్రాంత నిర్మాణమే భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. సాంకేతిక రంగంలో ఇరు దేశాల భాగస్వామ్యం ద్వైపాక్షిక సంబంధాలకు కీలక స్తంభంగా మారిందని చెప్పారు. భారత్, జపాన్ తొలిసారిగా రక్షణ రంగంలో సహ- అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశాయని చెప్పారు. ఇరు దేశాలు కలిసి రక్షణ సాంకేతికతలను అభివృద్ధి చేయనున్నాయని మోదీ వెల్లడించా రు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ శాంతి, సముద్ర భద్రతతో పాటు అంతర్జాతీయ నిబంధనల ఆధారిత వ్యవస్థను బలోపేతం చేయడంలో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇండో ప్రాంతంలో పెరుగుతున్న భద్రతా సవాళ్ల నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యం సంతరించుకుంది.

### భారత్‌లో జపాన్ కంపెనీల సంఖ్య రెట్టింపు

ఆర్థిక రంగంలోనూ భారత్--జపాన్ భాగస్వామ్యం మరింత బలపడుతోందని ప్రధాని మోదీ తెలిపారు. గత ఏడాదిలో ఇరు దేశాల మధ్య 120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని వెల్లడించారు. రాబోయే పదేళ్లలో భారత్‌లో 10 ట్రిలియన్ యెన్ల జపాన్ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు చెప్పారు. దీంతో భారత్‌లో జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడం 'మా లక్ష్యం స్పష్టం' అని అన్నారు. తయారీ, మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగాల్లో ఈ పెట్టుబడులు కీలక పాత్ర పోషించనున్నాయని వివరించారు. నౌకా నిర్మాణం, విమానయానం, లాజిస్టిక్స్‌లో సహకారానికి అవసరమైన చట్రాన్ని సులభతరం చేయడానికి ఇరుపక్షాలు ఒక మొబిలిటీ ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఖరారు చేశాయి. చైనా సైనిక బలప్రదర్శన పెరుగుతున్న ఇం డో-పసిఫిక్ ప్రాంతంలోని పరిస్థితిపై కూడా మోదీ, తకైచి చర్చించారు. అంతేకాకుండా, బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, అణుశక్తి రంగాలలో మా సహకారం ప్రపంచ స్వచ్ఛ ఇంధన భవిష్యత్తుకు కీలకమైన తోడ్పాటును అందిస్తుందని మోదీ అన్నారు.

### ఆర్థిక, ఇంధన భద్రతపై ఉమ్మడి ప్రణాళిక

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇరు దేశాలు ఆర్థిక భద్రత, ఇంధన భద్రతకు సం బంధించిన ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశాయని మోదీ తెలిపారు. ముఖ్యంగా సెమీకండక్టర్లు, క్వాంటమ్ సాంకేతికత వంటి కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

### వృద్ధిని పరుగెత్తిస్తున్న మోదీ: తకైచి

జపాన్ ప్రధాని, పెట్టుబడులు, ఆవిష్కరణల సహకారం ద్వారా ఇరుపక్షాలు ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తున్నాయని పాన్ ప్రధాని సనాయే తకైచి తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే జాతీయ లక్ష్యమైన 'వికసిత్ భారత్'ను ప్రధాని మోదీ ప్రారంభించి, భారతదేశ వృద్ధిని పరుగెత్తిస్తున్నారని జపాన్ ప్రధాని అన్నారు.

# 'మూసీ'పై వాడీవేడి చర్చ

(మొదటి పేజీ తరువాయి)

తెస్తారు.. ఎత్తిపోసే 20 టీఎంసీలలో 17.5 టీఎంసీలు తాగునీటికి పోతే మిగిలిన రెండున్నర టీఎంసీలు మొత్తం వస్తాయా... దీనిపై చేసే ఖర్చు, ఆదాయం రేషియో ఏమిటి..." తదితర అంశాలను ప్రస్తావించగా... మూసీ గురించి ఇప్పటికే చాలా చర్చ జరిగిందని, అన్ని అంశాలకు సమాధానం ఇవ్వడంతోపాటు హైదరాబాద్ నగర రూపురేఖలు మారాలంటే ఇది చేసి తీరాల్సిందేనని, ఈ సమయంలో ప్రతిపక్ష నేతల మాదిరే మనం మాట్లాడితే ఎలాగంటూ మరో సీనియర్ మంత్రి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని... "మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అవసరం, అందుకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తుపై వివరించిన తర్వాత అందరూ హర్షిస్తున్నారు. విపక్షానికి చెందిన ఓ నాయకుడు మాత్రం మూసీని పునరుద్ధరించనీయబోమంటూ చాలా గట్టిగా మాట్లాడుతున్నారు. అలాంటి వారికి బలంగా సమాధానం చెప్పాల్సింది పోయి మనం కూడా వారి భాషే మాట్లాడితే ఎలా...?" అంటూ ఉత్తమ్ లేవనెత్తిన అంశాలకు వివరణ ఇచ్చినట్లు తెలిసింది.

### ఆ ఫైళ్లు ఎందుకు ఆగుతున్నాయ్?

సాగునీటి ప్రాజెక్టుల సవరించిన అంచనాల ఫైళ్లు మంత్రివర్గానికే రావడం లేదని, వాటిని పొంతనలేని క్వొరీలతో అడ్డుకుంటున్నారని, కార్యదర్శి నుంచి ప్రధాన కార్యదర్శి వరకు వెళ్లి అక్కడే ఆగిపోతున్నాయని, ఇలా ఎందుకు జరుగుతోందని ఉత్తమ్ ప్రశ్నించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సమాధానం కోరగా... "మంత్రివర్గ సమావేశానికి ఒకరోజు ముందు నా వద్దకు ఫైళ్లు వస్తాయి. సాంకేతిక అంశాల గురించి తెలుసుకోవడానికి సమయం, అవకాశం లేకపోవడం... కొన్నింటికి సరైన సమాధానాలు లేకపోవడంతో అవి మంత్రివర్గానికి రాలేదు" అని పేర్కొన్నట్లు తెలిసింది. ఇవన్నీ చాలా సంవత్సరాలుగా జరుగుతున్న పనులని, అంచనాల సవరింపు తప్పనిసరని, అయినా ఏదో ఒక అభ్యంతరంతో ఆపేస్తున్నారని ఉత్తమ్ పేర్కొనగా... మళ్లీ సీఎం జోక్యం చేసుకొని ఈ నెల 17న జరిగే మంత్రివర్గ సమావేశంలో సవరించిన అంచనాలపైనే మొదట చర్చ ఉంటుందని, ఆ రోజుకు అన్ని ఫైళ్లు సిద్ధం చేయాలని, ఆ ఎజెండా ముగిశాకే వేరే అంశానికి వెళ్దామని, సందేహాలను తీర్చడానికి పూర్తిస్థాయిలో సిద్ధమై రావాలని సూచించినట్లు సమాచారం.

రాజస్థాన్ సంప్రదాయేతర ఇంధన కార్పొరేషన్ (ఆర్ఆర్ఈసీఎల్)తో సింగరేణి సంస్థ జాయింట్ వెంచర్‌గా ఏర్పడి 1,500 మెగావాట్ల సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు అంశం చర్చకు వచ్చినపుడు... మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అభ్యంతరం ఎందుకని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై శ్రీధర్‌బాబు పలు అంశాలను లేవనెత్తగా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. థర్మల్ ప్లాంట్ ప్రతిపాదనను మంత్రివర్గ ఉపసంఘానికి నివేదించాలని, అక్కడ చర్చించిన తర్వాతే మంత్రివర్గానికి తేవాలని సీఎం సూచించినట్లు సమాచారం. విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన మంత్రి కొండా సురేఖ జెట్‌లాగ్ కారణంగా గురువారం నాటి మంత్రివర్గ సమావేశానికి హాజరు కాలేదని ప్రభుత్వవర్గాలు తెలిపాయి.



## హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్
- ఎస్ఐఆర్ ప్రక్రియ కూడా పారదర్శకంగా నిర్వహించాలి

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 2.**


జగిత్యాల జిల్లా మెట్పల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్‌తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ప్రహరీ, రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మెట్పల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ూ×=) నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు కల్పించాలని సూచించారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీఓలు నరసింహారావు, జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) సుజాత, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల : మందమర్రి పట్టణంలోని కేకే డిస్పెన్సరీలో వినతిపత్రం ఇచ్చిన సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్)జూన్ 2**

గత కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ యూనిట్లో ఏర్పాటు చేసిన యంత్రాలు కొన్ని జబ్బులకు మాత్రమే ఉపయోగించడం జరుగుతుందని అన్ని జబ్బులకు ఉపయోగపడే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ కార్మికులు మందమర్రి డివిజన్ సీఎం రాధాకృష్ణకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం అధ్యక్షులు వాసాల శంకర్ మాట్లాడుతూ డాక్టర్లు పేర్కొన్న విధంగా ఐ ఎఫ్ 2 టెన్స్ అల్ట్రా సౌండ్ థెరపీ లేసర్ తెరపి మజిల్ తెరఫీ మజిల్ స్టిముల్ కంటిన్యూస్ పాలసీమోషన్ టి కె ఆర్ షోల్డర్ వీల్ మరియు క్యాడ్రీ షిప్స్ బైర్ వాసి బాత్ లాంటి యంత్రాలను ఏర్పాటు చేస్తే వారికి ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నట్టు తెలిపారు వీటి ఏర్పాటుతో నడుమునొప్పి మెడ నొప్పి కీలవాపులు , కండరాల బిగుతు నరాల బలహీనతల వల్ల వచ్చే నొప్పి గాయాలను తగ్గించడానికి కీళ్లవాతం కండరాల నొప్పులకు పుండ్లను వాపు మరియు మంటను తగ్గించడానికి పైన పేర్కొన్న యంత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు అలాగే పక్షవాతం నరాలు దెబ్బతిన్నప్పుడు మోకాలి మార్పిడి ఆపరేషన్ తరువాత కీళ్ల దగ్గర ఎముకలు విరిగిన భుజము మరియు మోకాలు కదలికలు వెన్నెముక బలాన్ని పెంచడానికి కండరాల పటుతత్వం పెరగడానికి చేతివేళ్ల నొప్పులు స్టీఫెన్సు తగ్గించడానికి ఈ యంత్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. పైన పేర్కొన్న యంత్రాలను ఏర్పాటు చేస్తే ఫిజియోథెరపీ ద్వారా కార్మికులకు జబ్బులు తొలగించవచ్చని కోరగా వీటి ఏర్పాటుకు ప్రయత్నిస్తానని మందమరి జిఎం రాధాకృష్ణ తెలిపారు ఈ వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పోల్ సంపత్ ప్రచార కార్యదర్శి దాసరి ఎల్లారం నాయకులు పానుగంటి రాయలింగు, జెట్టి రవి, చిప్పకుర్తి గట్టయ్య, వడ్లకొండ బీరయ్య, తుంగపిండి శంకర్, కల్వల లచ్చన్న, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## భూపోరాటానికి వెళ్తుండగా టీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 2:**

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి, గౌరవ పెన్షన్ల సాధన కోసం హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో నిర్వహించిన భూపోరాటానికి వెళుతుండగా పెద్దపల్లి జిల్లా టీఆర్ఎస్ ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్‌తో పాటు పలువురు నాయకులను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ, ఉద్యమకారుల హక్కుల కోసం చేపట్టిన శాంతియుత పోరాటాలను అరెస్టులతో అణచివేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల భూమి, రూ.25 వేల పెన్షన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవనంద్ లక్ష్మయ్య, సీహెచ్ హనుమాన్లు, బొంకూరి సుభాష్, కలవల రవీందర్, గంధం శంకరయ్య పాల్గొన్నారు.

# ఏఐ టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా విద్యాధికారి రాము...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జులై 2.**




ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు గురువారం స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో తెలంగాణ ప్రభుత్వ మరియు కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి “అక్క--అన్న ఏఐ మెంటర్స్” కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్తు ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ -- ఏఐ) ఆధారంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఏఐ, కోడింగ్, కంప్యూటర్ నైపుణ్యాలను తప్పనిసరిగా నేర్చుకోవాలని, ఇవి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి వినూత్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ కేఎన్అర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ చేపట్టిన అక్క--అన్న ఏఐ మెంటర్స్ కార్యక్రమం ఎంతో దూరదృష్టితో కూడుకున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా 70 ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెడుతున్నామని వారన్నారు. నోడల్ అధికారి డా.సాయి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఏఐ కోడింగ్ డిజిటల్ టెక్నాలజీలో నైపుణ్యాలను పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు అక్క--అన్న ఏఐ మెంటర్లుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కోడింగ్ ప్రాథమిక అంశాలు, ఏఐ వినియోగం, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించారు. కంప్యూటర్ ద్వారా కోడింగ్ డెమోలను ప్రదర్శించి, ఏఐ ఆధారిత అనువర్తనాలను సరళంగా వివరించారు. పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, జిల్లా అకాడమిక్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, , ఎన్‌సీసీ అధికారి డా పి. రాజు, అక్క--అన్న ఏఐ మెంటర్స్ జిల్లా నోడల్ అధికారి , కె. శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, అక్క--అన్న ఏఐ మెంటర్స్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధి దశలో జుజ్జుర్ తండా గ్రామం

- స్థానిక ఎమ్మెల్యే అండతో అభివృద్ధి చెందుతున్న జుజ్జుర్ తండా...
- స్థానిక సర్పంచ్, టిపిసిసి డాక్టర్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్షం

**కురవి జులై 02 (ప్రజా తీర్పు):**

డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. రాంచంద్రునాయక్ సహకారంతో చేపట్టిన పదిహేను లక్షల రూపాయల సీసీ రోడ్డు పనుల ప్రారంభంతో జుజ్జుర్ తండా అభివృద్ధి దశలో నడుస్తున్న కురవి మండలం జుజ్జురు తండా గ్రామ పంచాయతీ పరిధిలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులను వారి ఆదేశాల మేరకు జుజ్జురు తండా గ్రామ సర్పంచ్ బానోతు శిరీష--మధు అధ్యక్షతన,టిపిసిసి డాక్టర్స్ విభాగం జనరల్ సెక్రటరీ డా.వీరన్న నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వీరన్న నాయక్ మాట్లాడుతూ...బి ఆర్ ఎస్ హయాంలో జుజ్జుర్ తండాకు ఒక్క సీసీ రోడ్డు కూడా రాలేదని,కానీ కేవలం ఆరు నెలల వ్యవధిలోనే స్తానిక ఏమ్మెల్యే డా.రాంచంద్రునాయక్ సహకారంతో గ్రామంలో వేగంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బానోతు శ్రీరామ్ కృషితో గత ఆరు నెలల్లో సుమారు రూ.43 లక్షల వ్యయంతో ఆరు సీసీ రోడ్లు మరియు ఒక స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు బానోత్ నరేష్ ఇంటి వద్ద 10 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు,గ్రీన్ ఫీల్డ్ వద్ద 5 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు,బానోత్ శ్రీరామ్ ఇంటి వద్ద 5 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు,దారావత్ మాన్సింగ్ ఇంటి వద్ద 5 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు,భూక్యా హచ్చు ఇంటి వద్ద 5 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు దారావత్ శంకర్ ఇంటి వద్ద 2 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు,స్కూల్ ప్రహరీ గోడ 5 లక్షల రూపాయల తో అభివృద్ధి పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధారావత్ శరత్ కుమార్, సీనియర్ నాయకులు భానోత్ శ్రీరామ్,తిరుప నాయక్, వార్డు సభ్యులు భానోత్ సురేష్,ధారావత్ కిషనా,ధారావత్ వెంకటేష్,ధారావత్ చంద్రు, మరియు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి: అబ్దుల్ అజీజ్

**కోరుట్ల జూలై 02 (ప్రజాతీర్పు)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మంది కొత్త లబ్ధిదారులకు పెన్షన్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టడం స్వాగతించదగ్గ నిర్ణయమని జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు, తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు.గత ఏడు సంవత్సరాలుగా కొత్త దివ్యాంగుల పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అనేక మంది అర్హులైన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిన నేపథ్యంలో, అర్హులైన ప్రతి దివ్యాంగుడికి త్వరితగతిన చేయూత పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జగిత్యాల జిల్లాలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పెన్షన్ కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న దివ్యాంగులు అధిక సంఖ్యలో ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అర్హుల జాబితాను త్వరగా పూర్తి చేసి, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నూతన చేయూత పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.చేయూత పథకం ద్వారా అందే పెన్షన్ దివ్యాంగుల జీవనోపాధికి, వైద్య అవసరాలకు మరియు కుటుంబ ఆర్థిక భద్రతకు ఎంతో దోహదపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేసి వేలాది మంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అబ్దుల్ అజీజ్ కోరారు.




## సీరోలు తహసీల్దార్ పై నిరాధారమైన ఆరోపణలు

- వాస్తవాలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**కురవి జులై 02 (ప్రజా తీర్పు):**

ఇటీవల కొన్ని పత్రికల్లో ప్రచురితమైన “అక్రమ రిజిస్ట్రేషన్”వార్త పూర్తిగా ఏకపక్షంగా,వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రచురించబడిందని బాధితులు ఆరోపించారు. సంబంధిత పక్షం వివరణ తీసుకోకుండా,అధికారిక రికార్డులను పరిశీలించకుండా ప్రచురించిన ఈ కథనం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని పేర్కొన్నారు.ఇదే సమయంలో భూమి వివాదాన్ని అడ్డం పెట్టుకుని పేద రైతులపై బెదిరింపులు,దాడులు కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

**యానాల నాగిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...**

వీరిశెట్టి వెంకటయ్య,సుగుణమ్మ,ఉపేందర్ ముగ్గురు కలిసి జెసిబి ని దారికి అడ్డంగా నిలిపి భూమిలో జరుగుతున్న పనులను అడ్డుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా భూమికి సంబంధించిన చట్టబద్ధమైన పత్రాలు చూపించాలని ప్రశ్నించగా,ఉపేందర్ రాయితో దాడి చేశాడని ఆరోపించారు.అంతేకాకుండామద్దెల్ల వాళ్లకు భూమి అమ్మావు కాబట్టి నిన్ను చంపేస్తాం అంటూ ప్రాణహాని బెదిరింపులకు పాల్పడినట్లు నాగిరెడ్డి పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించిన ప్రత్యక్ష సాక్షులు,ఫోటోలు, వీడియోలు మరియు ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వెల్లడించారు.మా వద్ద అధికారిక ఆధారాలు ఉన్నాయి.కొన్ని పత్రికల్లో ప్రచురితమైన ఆరోపణలకు భిన్నంగా తమ వద్ద అధికారిక ఆధారాలు ఉన్నాయని బాధితులు తెలిపారు.వాటిలో రెవెన్యూ శాఖ అధికారుల పరిశీలన నివేదికలు,గ్రామస్థుల అఫిడవిట్లు,అధికారిక భూ రికార్డులు,ఫోటోలు, వీడియోలు,ఎఫ్ ఐ ఆర్ ప్రతులు మరియు ఇతర చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.భూమి వినియోగం,రహదారి ఏర్పాటు,గ్రామస్థుల సమ్మతి తదితర అంశాలు సంబంధిత అధికారుల సమక్షంలోనే జరిగినట్లు ఈ ఆధారాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

**సీరోలు తహసీల్దార్ పై తప్పుడు ప్రచారం ఖండనీయం...**

కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వ అధికారులను,ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని నిరాధార ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.అధికారిక విచారణ పూర్తికాకముందే ప్రభుత్వ అధికారులపై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజల్లో అపోహలు సృష్టించే చర్యగా పేర్కొన్నారు.యానాల నాగిరెడ్డి పై దాడి చేసి ప్రాణహాని బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.మా భూమి మేము సాగు చేసుకోవద్దా...? పేద రైతులపై దాడులు,బెదిరింపులు ఎప్పుడు ఆగుతాయి..? అని బాధితులు ప్రశ్నిస్తూ,తమకు చట్టపరమైన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జగిత్యాల జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆదేశానుసారం అదనపు

- ఎస్ పి చేతన్ నితిన్. డి ఎస్ పి పురుషోత్తం రెడ్డి సూచనలు

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జులై 02**




జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్,ఆదేశాల మేరకు, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి .చేతన్ నితిన్,మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు జగిత్యాల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో పాఠశాల విద్యార్థులను రవాణా చేసే ఆటో రిక్షా మరియు టాటా మ్యాజిక్ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఆటో మరియు టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కరుణాకర్ ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రతా నిబంధనలు మరియు పాఠశాల విద్యార్థుల సురక్షిత రవాణాపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాల్లో అనుమతించిన సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, పిల్లలను ఫుట్‌బోర్డు, వాహనం తలుపు వద్ద లేదా వాహనం వెలుపల కూర్చోనివ్వరాదని, పిల్లలు సురక్షితంగా కూర్చున్న తర్వాతే వాహనాన్ని నడపాలని సూచించారు. అదేవిధంగా నిర్ణీత వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, విద్యార్థులను సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఎక్కించడం మరియు దించడం, వాహనాల బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్ తదితరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్,ఫిట్‌నెస్ సర్టిఫికేట్,పర్మిట్ వంటి అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ సంకేతాలు మరియు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో, పాఠశాలల పరిసరాల్లో మరియు రద్దీ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచిస్తూ, పాఠశాల విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రతి డ్రైవర్ యొక్క తొలి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ బి.మల్లేష్ ,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఆటో రిక్షా మరియు టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు

# ఉత్తర తెలంగాణకు తలమానికం జగిత్యాల ఆసుపత్రి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 2**



జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో 10 డయాలసిస్ బెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ జగిత్యాల పట్టణంలోని పాత బస్ స్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 డయాలసిస్ బెడ్లను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఉత్తర తెలంగాణలోనే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ప్రధాన వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుండటం ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ బ్లాక్‌లలో రోగుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, వాటి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. జగిత్యాలతో పాటు నిర్మల్, మంచిర్యాల జిల్లాలు, గోదావరి అవతలి ప్రాంతాల నుంచి వచ్చే రోగుల్లో గణనీయమైన సంఖ్యలో ప్రజలు ఇక్కడే చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా సింగిల్ యూజ్ (డిస్పోజబుల్) విధానంలో డయాలసిస్ సేవలు అందించడంతో పాటు, ఎరిత్రోపాయిటిన్, ఐరన్ కరెక్షన్ వంటి చికిత్సలను కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్‌తో బాధపడుతున్న డయాలసిస్ రోగుల కోసం ప్రత్యేక బెడ్‌ను ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు.

మెడికల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. తాను కూడా వైద్యుడినే కావడంతో ఆసుపత్రి అవసరాలను వెంటనే గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిమ్స్ నెఫ్రాలజీ విభాగం సహకారంతో రోగులకు అవసరమైన ఫిస్టులా శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి జగిత్యాలకు పంపుతున్నారని తెలిపారు. జగిత్యాల మెడికల్ కాలేజీ అభివృద్ధిలో నిమ్స్‌కు చెందిన డాక్టర్ గంగాధర్ విశేష కృషి చేశారని, ప్రస్తుతం ఒకే క్యాంపస్‌లో 730 పడకల సామర్థ్యంతో అత్యాధునిక వైద్య సేవలు అందించే స్థాయికి ఆసుపత్రి చేరుకుందని అన్నారు. గతంలో జగిత్యాల మెడికల్ కాలేజీకి 334 మంది వైద్యులు, 368 మంది స్టాఫ్ నర్సుల పోస్టులు మంజూరు కావడం వల్ల వైద్య సేవలు మరింత బలోపేతమయ్యాయని గుర్తు చేశారు. ఉత్తర తెలంగాణకే జగిత్యాల ఒక ప్రధాన మెడికల్ హబ్‌గా ఎదుగుతోందని, నూతనంగా ప్రారంభించిన ఈ 10 డయాలసిస్ బెడ్ల ద్వారా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు జగిత్యాలను ఉత్తర తెలంగాణలో ప్రధాన మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన 10 డయాలసిస్ బెడ్లు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి రోగులకు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొంటూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డిపార్ట్మెంట్ డా. సుభాష్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఏవో వేణు, ఆర్ ఎం ఓ నరేష్, విజయ్ రెడ్డి, కౌన్సిలర్స్ పిట్ట ధర్మరాజు, కూతురు శేఖర్, బొలుసాని శ్రీనివాస్, కోరే జయ గంగమల్లు, జంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, ప్రశాంత్ రావు, టీవీ సూర్యం, మాజీ చైర్మెన్ గిరి నాగ భూషణం, నాయకులు రేపల్లె హరికృష్ణ, చందా పృథ్వీ, మెడికల్ సిబ్బంది, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు బిఆర్ఎస్‌లో అన్యాయమే..

- పార్టీ అధికారంలో ఉండగా "పారాచూట్" లదే రాజ్యం
- స్తబ్దతగా నాటి చురుకైన తెలంగాణ ఉద్యమకారులు
- ఉద్యమకారులను అభివృద్ధి రాగం తో మచ్చిక చేసుకుంటున్న కాంగ్రెస్
- ధర్మపురి లో మరింత తగ్గుతున్న "కారు" జోరు

**ఎండపల్లి, జులై 02 (ప్రజాతీర్పు)**

తెలంగాణ ఉద్యమకారులకు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలకు పార్టీలో తీవ్ర అన్యాయం జరిగిందని ఉద్యమకారులతో పాటు కార్యకర్తలు సైతం వాపోతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాటి తెలంగాణ రాష్ట్ర సమితి( టిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో అత్యంత చురుకైన పాత్ర వహించిన పార్టీ కార్యకర్తలు,తెలంగాణ ఉద్యమకారులంతా భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) కు అంటి ముట్టినట్లుగా స్తబ్దతగా ఉంటున్నారు. గతంలో పార్టీ అధికారం చేపట్టిన తర్వాత కొత్తగా పార్టీలో చేరిన "పారచూట్" నాయకుల పెత్తనం జీర్ణించుకోలేక పార్టీ సీనియర్ కార్యకర్తలంతా దూరమయ్యారు. దీంతో ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుండే పార్టీ డీలా పడుతూ వచ్చి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓటమికి దారితీసింది. ఇదే అదునుగా భావించిన అధికార కాంగ్రెస్ పార్టీ గత రెండేళ్ల నుండి అభివృద్ధి రాగం తో నాటి తెలంగాణ ఉద్యమకారులను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తుండడంతో, ధర్మపురిలో "కారు" జోరు రోజురోజుకు తగ్గుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ వైఫల్యాలపై స్పందించి నిరసనలు తెలిపే నాయకులే కరువయ్యారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటనలో మాత్రమే ఆయన వెంట ఫోటోలకు ఫోజులు ఇచ్చేవారు తప్ప, అసలైన పార్టీ కార్యకర్తలు పార్టీకి దూరంగా ఉంటున్నారనేది పచ్చి నిజం. వెల్గటూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఓ యువ నాయకుడు, మాజీ ప్రజా ప్రతినిధి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు పత్రికా ప్రకటనల ద్వారా ఖండిస్తూ వస్తున్నాడు తప్పా , మిగతా మండలాల్లో ఆ ఉసే లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే మండల,జిల్లా పరిషత్, సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీ గ్రాఫ్ మరింత దిగజారే పరిస్థితి ఎదురవుతుందని పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం దీర్ఘాలోచన చేసి పార్టీ సంస్థాగత నియామకాల్లో నాటి తెలంగాణ ఉద్యమకారులకు, పార్టీ సీనియర్ కార్యకర్తలకు ప్రాధాన్యతనిచ్చి, పార్టీ బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావాలని పార్టీ కార్యకర్తలంతా కోరుతున్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలి

- అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు జీ సక్రు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్.

**(పగడాల రామారావుప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జులై 2**



గార్ల. వ్యవసాయ కూలీల పొట్ట కొట్టే ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి. గ్రామీణ ఉపాధిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని జీ సక్రు అన్నారు. 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచుతున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ దానికి తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరం. దేశవ్యాప్తంగా 765 కోట్ల మంది కార్మికులకు 125 రోజుల పని కల్పించాలంటే.రూ. 3.30 లక్షల కోట్లకు పైగా అవసరం ఉంటుంది అయితే కేంద్ర ప్రభుత్వం కేవలం 97 వేల కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు జి సక్రు అన్నారు. పెరుగుతున్న జీవన వ్యాయాలను దృష్టిలో ఉంచుకొని రోజువారి వేతనం పెంచవలసి ఉండగా ప్రభుత్వం పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం కార్మికులు రైతుల గ్రామీణ పేదల హక్కులను హరిస్తుందని ఆయన అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని మరీ అంత బలోపేతం చేయవలసిన సమయంలో పని దినాలు కనీస వేతనాలు పెంచాలన్న కార్మిక సంఘాల డిమాండ్లను పట్టించుకోకపోవడం చట్టం పేరును మార్చి కొత్త చట్టాన్ని తీసుకురావడం వెనుక ప్రభుత్వ దురుద్దేశం ఏంటని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన 12 ఏళ్లలో ఉపాధి హామీ చట్టాన్ని నిధులు తగ్గిస్తూ బలహీనపరిచే కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేంద్రం 90 శాతం రాష్ట్రాలు పది శాతం వ్యయంభరించే విధానాన్ని మార్చి రాష్ట్రాల వాటలు 40 శాతానికి పెంచడం వల్ల తెలంగాణ పై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుంది. రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షమైన మిగతా పార్టీలు కేంద్ర విధానాలపై స్పష్టమైన వైఖరిని తీసుకొని ప్రజల పక్షాన ఉద్యమించ వలసిన అవసరం ఎంతైనా ఉంది ఉపాధి హామీ చట్టం బలహీన పడితే గ్రామాల్లోని పేదలు ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే పట్టణాలకు వలస వచ్చిన కార్మికులు జీవన పరిస్థితులు అత్యంత దయానికంగా ఉన్నాయి. చట్టం కార్మికుల ప్రయోజనాల కోసం కాకుండా కాంట్రాక్టర్లు ధనిక వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించినట్లుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి లేఖలు రాయడంతోనే సరిపోదని కొత్త చట్టానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంలో భాగస్వాములు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అప్పుడు మాత్రమే ఈ ప్రభుత్వానికి మెడలు వంచినట్టుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో ప్రతిపక్షాలు రద్దయేంతవరకు సమిష్టిగా పోరాడవలసిన అవసరం ఉందని ఆయన కోరారు.ఇట్లు, విప్లవాభివందనాలతో( జీ సక్రు ) అఖిల భారత రైతు కూలి సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు.

# భూ సర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జులై 2**



ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహసిల్దార్ సదానందం తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటశాల, రిజిష్టర్లు, పరిసరాలను పరిశీలిం చారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లి దండ్రులకు వివరించి విద్యార్థులను పాఠశాలలకు పంపించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్, పైపు లైన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి సందర్శించారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కుల బహిష్కరణవేధింపులు

## రక్షణ కల్పించాలని దంపతుల వేడుకోలు

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జులై 2**

తమను అకారణంగా కుల బహిష్కరణ చేసి న కుల పెద్దలు కుల బహిష్కరణను ఏడాది కాలంగా కొన సాగిస్తూ జరిమానా ఐదు వేయిల కట్టాలని నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన కర్ణగొల్ల సామాజిక వర్గానికి చెందిన పోలవేణి పవన్ , అతని భార్య మంజుల లు పేర్కొన్నారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ గోడు వెళ్లబుచ్చారు.కర్ణ గొల్ల యాదవ సంఘానికి చెందిన పోలవేణి రాజం, కొమ్ము బీరయ్య, పోలవేణి మొండి తమ కుటుంబాన్ని ఏడాదిన్నర క్రితం కుల బహిష్కరణ చేశారని, రూ.5,000 జరిమానా కూడా వసూలు చేశారని తెలిపారు. తమ తల్లిదండ్రులు పోలవేణి రాగులయ్య, పోలవేణి భూమక్క లు ఆస్తి పంపకాల్లో తన వాట గా 4.5 గుంటల భూమి వచ్చిందన్నారు. తమ ఇంటి సమీపం లో ఉంటున్న రాజు తన వాటాలోనుంచి ఇంటి త్రోవ కు 12 ఫీట్ల త్రోవ స్థలం ఇవ్వాలని కుల పెద్దలు నిర్ణయించారని అందుకు తాను అంగీకరించినట్లు వారు పేర్కొన్నారు. కాని అదనంగా ఒక ఫిట్ నర స్థలం ఇవ్వాలనిబెదిరింపులకు గురి చేస్తూ కులపెద్దలు తమ్ముడు రాజు కుమ్మక్కై అనేక విధాలుగా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. తమ కుటుంబాన్ని సంవత్సరం నరకాలం నుంచి సామాజికంగా దూరం పెడుతూ ఇబ్బందులకు ఉరి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన పస్కా పిల్ల వేడుకకు కూడా తమను ఆహ్వానించలేదని, దీనిపై ప్రశ్నించగా పోలవేణి రాజం ఫోన్‌లో దుర్భాషలాడారని తెలిపారు. అలాగే ఇటీవల పోలవేణి రాజు తనపై సబ్బలి పట్టుకొని వచ్చి భూమి ఇస్తావా లేదా చంపుతా నని దాడి కి యత్నించారని వారు స్పష్టం చేశారు. కులపెద్దల కక్ష సాధింపు విధానాల వల్ల తమ తమ్ముడి తో తమప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనకు బాధ్యులపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు రక్షణ కల్పించాలని దంపతులు వారు వేడుకొన్నారు.

# పుస్తక జ్ఞానానికి సామాజిక కోణాన్ని జోడించాలి

- విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జులై 02(ప్రజాతీర్పు ):**



కేవలం పుస్తకాల్లోని పాఠాలను నేర్చుకోవడం మాత్రమే కాకుండా, వాటిని సమాజంలో జరుగు తున్న పరిణా మాలతో అనుసంధానం చేసుకుంటూ విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వి ద్యా ర్థు ల కు సూచించారు. గురువారం సోన్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, వసతి, ఆహారం, పరిశుభ్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. అనంతరం వంటశాల, సరుకుల నిల్వ గది, భోజనశాలను తనిఖీ చేసి అక్కడి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. మెస్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నాణ్యమైన కూరగాయలు, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని, వంటశాలలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు, స్టాక్ రిజిస్టర్‌ను క్రమం తప్పకుండా నవీకరించాలని సూచించారు. అనంతరం పదో తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి జవాబు పత్రాలను పరిశీలించి, గణితం, భౌతిక శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షించారు. కొంతమంది విద్యార్థులను బోర్డుపై లెక్కలు చేయించి, సమస్యల పరిష్కార విధానాన్ని వివరింపజేశారు. శాస్త్రవేత్తల కృషి, విజ్ఞాన శాస్త్రం సమాజ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్ర గురించి వివరించి, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమకాలీన సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నలు అడిగే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం, పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానాన్ని విస్తరించుకోవాలని కలెక్టర్ సూచించారు. సృజనాత్మకత, ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉన్నత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, వసతి, భోజన సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ప్రత్యేక అధికారి సుధాకర్, తహసీల్దార్ సంతోష్, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఫోల్డబుల్ ఎలక్ట్రిక్ సైకిల్‌తో బిల్డథాన్‌లో మెరిసిన కోరుట్ల విద్యార్థినులు

**కోరుట్ల జూలై 2 (ప్రజాతీర్పు)**



పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కొరుట్ల విద్యార్థులు వికసిత్ భారత్ బిల్డథాన్-2025 పోటీల్లో వినూత్న ఆవిష్కరణతో ప్రతిభ కనబరిచి బహుమతి సాధించారు."వోకల్ ఫర్ లోకల్" అంశంపై విద్యార్థులు రూపొందించిన "ఫోల్డబుల్ ఎలక్ట్రిక్ సైకిల్" నమూనా పర్యావరణహిత, కాలుష్య రహిత సాంకేతిక ఆవిష్కరణగా ప్రశంసలు అందుకుంది. తక్కువ స్థలంలో మడతపెట్టి సులభంగా తీసుకెళ్లే వీలుతో పాటు విద్యుత్‌తో పనిచేసే ఈ నమూనా ఇంధన వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని విద్యార్థులు వివరించారు. ఈ ప్రాజెక్టును పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు చందా నాగరాజు మార్గదర్శకత్వంలో విద్యార్థులు రూపొందించారు. ప్రాజెక్టులో ఎస్. హిమాని, కె. హారిక, డి. మధులిక, జి. రేవతి, జి. ప్రణీత్ విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత రవాణా వ్యవస్థల అభివృద్ధి వంటి లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్టు అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆవిష్కరణ సామర్థ్యాలను పెంపొందించేందుకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన సైన్స్ ఉపాధ్యాయులు చందా నాగరాజు, విజేత విద్యార్థులు, సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## హైందవ చైతన్యమే బిజెపి హిందూ ధార్మిక సంస్థ లక్ష్యం...

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సంవత్సరం పూర్తి కాలం అయిన సందర్భంగా బొమ్మల గుడిలో పాలాభిషేకం....
- ధార్మిక సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్ బచ్చు శివకుమార్
- ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్....

**జమ్మికుంట జూలై 02 ప్రజాతీర్పు**

హిందూ ధర్మ పరిరక్షణకై, పురాతన దేవాలయాల పరిరక్షణకై, బిజెపి అనాదిగా ముందుంటూ పనిచేస్తుందని నిరంతరం సమాజంలో హిందువుల పై హిందూ దేవాలయం పై జరుగుతున్న దాడులను అరికడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని వారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఒక సంవత్సరం పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక జమ్మికుంటలో బొమ్మల గుడిలో అభిషేకం, పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ్ల నగేష్, టంగుటూరి రాజ్ కుమార్, పొన్నగంటి రవికుమార్, పాకాల రవీందర్ రెడ్డి, యంసాని సమ్మయ్య, ఎద్దులాపురం శ్రీనివాస్, సిరియాల విజయ్, చంద సంతోష్, కాశీనాథం, అజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



## దిశ కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని నివేదికలు సిద్ధం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జులై 02(ప్రజాతీర్పు ):**

రేపటి దిశ కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని నివేదికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం కలెక్టర్ దిశ కమిటీ సమావేశ నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంబంధిత ప్రజాప్రతినిధులందరికీ దిశ కమిటీ సమావేశానికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రతి అధికారి వారి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలు పొందిన లబ్ధి వివరాల నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. నివేదికలు పారదర్శకంగా ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, పథకాల వివరాలను సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత ఖబర్దార్!

- మీ సొంత లాభం కోసం దళితులపై కుట్ర తగదు.
- బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులు కనిపించలేదా.
- ఉద్యమకారుల ముసుగులో కవిత డ్రామాలు సహించం.
- కల్వకుంట్ల కవితకు నత్తి మైసయ్య హెచ్చరిక.

**బోడుప్పల్ సర్కిల్, జులై 2. ( ప్రజాతీర్పు )**



టిఆర్ఎస్ పార్టీ కవిత గారికి దళితుల భూమి కోసం నీకేం తెలుసు అని బోడుప్పల్ కి వచ్చినారు టిఆర్ఎస్ పార్టీ కవితమ్మ గారు మాకు ఒక ఎకరానికి 600 గజాలు ఇస్తానని ప్రభుత్వం ఇప్పటిదాకా ప్రకటించలేదు...భూమి ఇంకా ఇవ్వలేదు... మీరు ఎనక ముందు చేసుకోకుండా దళితుల భూమిపై పడడం సమంజసం కాదు మీకు ఇన్ఫర్మేషన్ ఇచ్చేవాళ్ళు రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు మాకు క్లియర్ అయిన తర్వాత మీరు ప్రభుత్వం కొట్లాడుకొండి అంతేగాని దళితుల జోలికి వస్తే బాగుండదని హెచ్చరిస్తున్నాము ఇకనైనా ఎనుక ముందు తెలుసుకొని పార్టీని నడుపుకోండి అంతేగాని మీ పబ్బం గడపటం కోసం ప్రజలను ఆగం చేయకండి. బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మీరు ఎమ్మెల్సీగా లేరా? అప్పుడు ఉద్యమకారులు గుర్తుకు రాలేదా? ఈరోజు ఉద్యమకారులను పట్టించుకోని మీరు. నీ సొంత లాభం కోసం పార్టీ పెట్టి, ఉద్యమకారుల తప్పుదోవ పట్టిస్తూ తెలంగాణ ప్రజలను ముఖ్యంగా దళితులను ఆగం చేస్తున్నారు, తెలంగాణ ఉద్యమంలో బోడుప్పల్ ఒక చరిత్ర సృష్టించింది, ఉద్యమకారులను, తెలంగాణ ప్రజలను మోసం చేయడం మీకు మీ.. కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య కదా! ఇప్పటికైనా తన తప్పు తెలుసుకుని కల్వకుంట్ల కవిత బేషరతుగా బోడుప్పల్ దళితులకు క్షమాపణ చెప్పాలి.. ఖబర్దార్ కవిత దళితుల భూమి జోలికొస్తే మీ పార్టీ కనుమరుగు కాక తప్పదని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తరపున హెచ్చరిస్తున్నాం.

## ముదోల్ నియోజవర్గ అభివృదికి నిధుల వరద

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూలై 2**




నిర్మల్ జిల్లా ముధోల్ గ్రామ అభివృద్ధి కి ఐదు కోట్ల రూపాయల నిధులు,అభివృద్ధి అంటే ఇదే మరి ఒకే సారి పెద్ద ఎత్తున సి. సి రోడ్లు డ్రైనేజీ ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్,గత పాలకుల చేతి లో అభివృద్ధి కి నోచుకోక సమస్యల తో కొట్టు మిట్టాడుతున్న గ్రామానికి ఒకే సారి నిధులు తెచ్చిన ఘనత గౌరవ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామరావ్ పటేల్ గారిది ముధోల్ లో హెచ్. పి. పెట్రోల్ బంక్ నుండి శివాజీ విగ్రహం వరకు 55 లక్షలు కోలిగల్లీ హనుమాన్ టెంపుల్ నుండి ఎన్. హెచ్. 161 వరకు కోటీ రూపాయల నిధులు,బసవ గార్డెన్ నుండి మార్కెండేయ టెంపుల్ 50 లక్షలు,సాయిమాధవ్ నగర్ సీసీ రోడ్లు డ్రైనేజీ ల నిర్మాణానికి 75 లక్షల నిధులు కోలి గల్లీ లో సీసీ డ్రైనేజీ రోడ్లకు 25 లక్షలు ఆర్ అండ్ బి రోడ్ నుండి ఈద్గా వరకు 10 లక్షలు దనగరి గల్లీ లో రోడ్లకు 50 లక్షలు వివిధ గల్లీ లో అంతర్గత రోడ్లకు కోటీ 50 లక్షల నిధులు పెద్ద మొత్తం లో నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గారికి ధన్యవాదములు తెలిపినా నియోజకవర్గ నాయకులు.

# బాసర ఆలయ దొంగతనం కేసును ఛేదించిన నిర్మల్ పోలీసులు.. వెండి కిరీటం స్వాధీనం

- వేగవంతమైన దర్యాప్తుతో 10 రోజుల్లోనే కేసు ఛేదించిన నిర్మల్ జిల్లా పోలీసులు

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూలై 2**



నిర్మల్ జిల్లా బాసర ఆలయంలో జరిగిన దొంగతనం కేసును నిర్మల్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు.ఇద్దరు అంతర్జిల్లా దొంగలు, దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తి అరెస్ట్ సుమారు 1.48 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు.నేరం జరిగిన వెంటనే ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నాందేడ్,ధర్మాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. బాసర పోలీస్ స్టేషన్, సీసీఎస్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించి, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగిలించిన ఇద్దరు అంతర్జిల్లా దొంగలను, దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు.గత నెల జూన్ 22వ తేదీన గుంటూరు జిల్లాకు చెందిన పల్లపు ఏడుకొండలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ గోడదూకి ఆలయంలోకి చొరబడి గేటు తాళాలు పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగలించరు.అనంతరం హుండీలోని సుమారు రూ.16,000 నగదును తీసుకొని, వెండి కిరీటాన్ని రెండు భాగాలుగా విడదీసి అమ్మవారి ఆలయశీ వెనకాల వ్యాస గుహ దగ్గర ఉన్న గుట్టల పైనుండి పరారయ్యారు.మామూలు భక్తుల లాగా రైల్వేస్టేషన్ను చేరుకుని అక్కడ నుండి వెళ్లిపోయారు.దొంగిలించిన వెండి కిరీటాన్ని విక్రయించేందుకు నిజామాబాద్కు చెందిన కోడామ ఆనంద్ సహకారంతో మహారాష్ట్రలోని నాందేడ్కు తీసుకెళ్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు 02-07-2026న కాచిగూడ--నాగర్సోల్ రైలులో ప్రయాణిస్తున్న ముగ్గురిని బాసర రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వీరు ఎక్కువగా రైల్వే సౌకర్యంగల ప్రాంతాల్లోని ఆలయాలు గుర్తించి దొంగతనాలు చేస్తున్నారు.స్వాధీనం చేసుకున్న సొత్తు,

**1 కిలో 220 గ్రాముల వెండి కిరీటం**
**260 గ్రాముల వెండి పట్టీ**
**ఒక స్మార్ట్ మొబైల్ ఫోన్**

నిందితులు పల్లపు ఏడుకొండలు -- గుంటూరు జిల్లా సుమారు 25 దొంగతనం కేసుల్లో నిందితుడు,గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ -- నిజామాబాద్ జిల్లా సుమారు 20 దొంగతనం కేసుల్లో నిందితుడు.డామ ఆనంద్ సోలాపూర్, మహారాష్ట్ర దొంగిలించిన సొత్తును స్వీకరించి దాచిపెట్టినందుకు అరెస్ట్ పోలీస్ అధికారులకు అభినందనలు, ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన ముధోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. దీపక్, నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ ఖాలీద్, పోలీస్ కానిస్టేబుళ్లు భీమేష్, మోహన్, నరేందర్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ జగన్ సింగ్, పోలీస్ కానిస్టేబుల్ తిరుపతి, హోంగార్డ్ సతీష్లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐ పీ ఎస్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.



## కాంగ్రెస్ను ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది

- తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం : అరుణ్ రంజా
- బొగ్గు కుంభకోణంపై తొలుత గళమెత్తింది
- కిషన్‌రెడ్డేనని వ్యాఖ్య
- బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 2:**

ప్రజావ్యతిరేక విధానాలతో అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రంజా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన అరుణ్ రంజాతో పాటు బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రఫీని జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్ గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ్ రంజా మాట్లాడారు.

**మోదీ పాలనకు యువత మద్దతు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనకు దేశవ్యాప్తంగా జెన్ జీ యువత విశేష ఆదరణ చూపుతోందని అరుణ్ రంజా పేర్కొన్నారు. "సబ్ కా సాత్, సబ్ కా వికాస్" నినాదాన్ని యువత హృదయపూర్వకంగా స్వీకరించిందని, అందువల్లే దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయపథంలో ముందుకు సాగుతోందని అన్నారు.

**బొగ్గు కుంభకోణంపై కిషన్‌రెడ్డి స్పందన**

రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన బొగ్గు కుంభకోణంపై మొదటిసారిగా గళమెత్తి స్పందించింది కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డేనని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై విమర్శలు**

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని మూడున్నర దశాబ్దాలు వెనక్కి నెట్టాయని అరుణ్ రంజా ఆరోపించారు. ఎస్ఐఆర్ అంశంపై ఈ రెండు పార్టీలు చేస్తున్న ప్రచారం అసత్యాలతో నిండిందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు జరిగినా, బీజేపీపై ఎంత దుష్ప్రచారం చేసినా 2029 ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, నాయకులు గాదరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జులై 02(ప్రజాతీర్పు ):**



జిల్లాలో లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంపుదలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన 1600 ఎకరాలకు మించి ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేలా చొరవ చూపాలన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు మిగతా పంటలకు, ఆయిల్ పామ్ పంటలు పండిస్తే కలిగే ప్రయోజనాల మధ్య వ్యత్యాసాలను వివరించాలన్నారు. పెట్టుబడి, శ్రమ, సాగునీరు, రాబడి వంటి లాభాలను రైతులకు తెలియజేయాలన్నారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సాగు విస్తీర్ణాన్ని పెంచాలని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహిస్తుందని అన్నారు. మండలాల వారిగా వ్యవసాయ శాఖ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు అంజిప్రసాద్, రమణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణదాతగా బ్యాంక్ మేనేజర్ నీరటి అరుణ్ కుమార్

**కోరుట్ల జూలై 02 (ప్రజాతీర్పు )**



అత్యవసర పరిస్థితిలో స్పందించి ఓ మహిళకు అవసరమైన రక్తాన్ని అందించి బ్యాంక్ మేనేజర్ నీరటి అరుణ్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు.మెట్పల్లి పట్టణంలోని సురక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మి అనే మహిళకు అత్యవసర చికిత్స కోసం ఏబీ పాజిటివ్ (ూదీ ాశీంఱ్‌అజవ) రక్తం అవసరమైంది. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు. విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు, ఇంద్రసేన యూత్ సభ్యుడు, వెల్లుల్ల ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్ నీరటి అరుణ్ కుమార్ వెంటనే స్పందించి బ్యాంక్ విధుల్లో ఉన్నప్పటికీ సమయం కేటాయించి బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు. ఆయన సకాలంలో చేసిన రక్తదానం వల్ల బాధితురాలికి అవసరమైన రక్తం అందడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన నీరటి అరుణ్ కుమార్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సురక్ష హాస్పిటల్ వైద్యుడు డా. రమేష్ రెడ్డి, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, ఇంద్రసేన యూత్ సభ్యులు, రోగి కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించి ఆయన సేవా భావాన్ని కొనియాడారు.

# గార్ల మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- కె.జి.బి.వి, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 2**



గార్ల. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. స్థానికమండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ఆకస్మికంగా గురువారం.తనిఖీ చేసి అక్కడి వసతులు, బోధన, విద్యార్థినుల సంక్షేమంపై సమీక్షించారు. కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వారి చదువు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, భోజనశాల, వసతి గృహాలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాన్ని స్వయంగా పరిశీలించారు. గార్ల మండల కె.జి.బి.వి ప్రత్యేక అధికారి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధులలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు తరగతి వసతుల కోసం నిర్మాణాన్ని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, నాణ్యతలో రాజీ పడవద్దని తెలిపారు. హాస్టల్, టాయిలెట్స్, కిచెన్ పరిసరాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థుల డార్మిటరీ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రికార్డులు మెయింటైన్ చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు సిలబస్‌ను సమయానికి పూర్తి చేసి, వెనుకబడిన విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. సరైన టీచింగ్ ప్లాన్ తో విద్యార్థులకు ఉత్తమ భోధన అందించాలని అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యశీశాలను వివరంగా అర్థమయ్యే పద్ధతిలో పాఠాలు భోదించాలని, ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించే విధంగా ప్రతి అంశాన్ని వివరంగా వివరించాలన్నారు. నిర్లక్ష్యంగా బోధించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ పాఠాలు చదివి వినపించమన్నారు. వాటి యొక్క అర్థాలను తెలుయకపోతే అట్టి అంశాలపై కలెక్టర్ స్వయంగా వివరించారు. విద్యార్థుల ఇంగ్లీష్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. "బాలికల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదు. వారికి సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం మన బాధ్యత" అని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. వారి ఉన్నత చదువుల లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని ప్రోత్సహించారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్, ఔట్ పేషంట్ వివరాలను, పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యుల వివరాలు తెలుసుకున్నారు. పేషంట్ లకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఆసుపత్రి వార్డులను పరిశీలించి పేషెంట్ లకు అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ ల తొ మాట్లాడి వారి వివరాలను, వారికి ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లతో మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సదుపాయాలు అందించాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజాలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది విధుల నిర్వహణ పై, పెండింగ్ ఫైళ్ల వివరాల నివేదికలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వారు కేటాయించిన విధులను సక్రమంగా, పూర్తి పారదర్శకంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ాు×= ఫారాల పంపిణీ ప్రక్రియ ఎంతవరకు కొనసాగుతుందని అందుకు సంబంధించిన నివేదికలను అడిగారు. కంప్యూటర్ లో ఆన్ లైన్, ఆఫ్ లైన్ వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. సాదాబైనామా, భూ భారతి పెండింగ్ ఫైళ్ల వివరాలను తెలుసుకున్నారు. ఈ తనిఖీలో డి.ఈ.ఓ సత్యనారాయణ, ఎంఈఓ వీరభద్రరావు, కేజీబీవీ.స్పెషల్ ఆఫీసర్ గాయత్రి, వార్డెన్, ఎం.ఆర్.ఓ శారద, ఎం.పి డి.ఓ, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బాలు నాయక్ డాక్టర్ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దస్తూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి – జిల్లా ఎస్పీ**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జులై 02(ప్రజాతీర్పు ):**

వార్షిక తనిఖీల్లో భాగంగా నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా. జి. జానకి షర్మిల గురువారం దస్తూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతలు, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, కమ్యూనిటీ పోలీసింగ్ అమలు తీరు, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పోలీస్ స్టేషన్ అధికారులు ముందుగా పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎస్పీ, స్టేషన్ ఆవరణ, మాల్ఖానా, ఆయుధాగారం, పోలీసు వాహనాలు, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ రికార్డులు, సర్వీస్ రికార్డులు, బీట్ వ్యవస్థ, రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు బలమైన పునాదని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పారదర్శకత, నిజాయితీ, జవాబుదారీతనంతో విధులు నిర్వహించి ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిరంతరం నిఘా కొనసాగించాలని, గంజాయి, గుడుంబా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టి న్యాయస్థానాల్లో శిక్షల శాతం పెరిగేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బంది బాగోగులు, సంక్షేమం, విధి నిర్వహణలోఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ల (వీపీవోలు) పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, గ్రామ ప్రజలతో నిరంతరం సమన్వయం కలిగి పనిచేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి పోలీసు అధికారులకు అందించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేలా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, సేవాభావంతో విధులు నిర్వహించి శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. డయల్–100కు వచ్చే ప్రతి కాల్‌పై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర సేవలు అందించాలని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్, దస్తూరాబాద్ ఎస్సై మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





# బొల్లిగూడెం లో భూ పోరాటం ఉద్రిక్తత, కల్వకుంట్ల కవిత అరెస్ట్, దళితుల నిరసన

- బొల్లారం పీఎస్ కు తరలింపు

**బోడుప్పల్ సర్కిల్, జులై 2.(ప్రజాతీర్పు):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బొల్లిగూడ ప్రాంతంలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భూ పోరాట కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతలకు దారితీసింది. సమాచారం మేరకు, బొల్లిగూడంలో జరుగుతున్న భూ సమస్యలపై పోరాటానికి మద్దతుగా తెలంగాణ రక్షణ సేన ప్రతినిధులతో కలిసి కవిత అక్కడికి చేరుకున్నారు. అయితే, చట్టసంబంధ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని భావించిన పోలీసులు ఆమెను అక్కడికక్కడే నిలువరించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కవిత అరెస్టుతో తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో బొల్లిగూడం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా, బొల్లిగూడ ప్రాంతంలోని దళితులకు సంబంధించిన భూములను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ విధానంలో స్వాధీనం చేసుకుంటోందని స్థానికులు ఆరోపించారు. ఎకరానికి 600 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించే ప్రక్రియ కొనసాగుతోందని, ఇది తమకు అన్యాయమని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో భూ పోరాట కార్యక్రమం చేపట్టగా, దళితులు దీనిని వ్యతిరేకిస్తూ నిరసనలకు దిగారు. ఒకవైపు కవిత అరెస్ట్, మరోవైపు దళితుల నిరసనలు చోటుచేసుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

# పంట పొలాల చుట్టూ అక్రమ విద్యుత్ తీగలు అమర్చడం నేరం

- ప్రాణ నష్టం కలిగిస్తే కఠిన చర్యలు
- మందమర్రి ఎస్సై నరేష్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జులై 2**



మంచిర్యాల జిల్లా ?మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతాంగానికి మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా..ఇటీవల కాలంలో కొంతమంది రైతులు తమ పంటలను అడవి జంతువుల కోతులు, అడవి పందులు, నీలిగాళ్లు మొదలైనవి నుండి రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో పంట పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కరెంట్ తీగలను ఏర్పాటు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇలాంటి అనాలోచిత మరియు చట్టవ్యతిరేక పనులు మానవ ప్రాణాలకు ఎంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. పొరపాటున ఆ విద్యుత్ తీగలను తాకిన అమాయక ప్రజలు, పశువుల కాపరులు మరియు పొలం పనులకు వెళ్లే కూలీలు విద్యుత్ ఘాతానికి కరెంటు షాక్ గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అడవి జంతువుల నివారణ కోసం విద్యుత్ లైన్ల నుండి నేరుగా అక్రమంగా కరెంట్ కనెక్షన్లు పెట్టడం చట్టప్రకారం నేరం.?ఈ విషయమై మందమర్రి పోలీస్ శాఖ తరఫున కింది హెచ్చరికలను జారీ చేస్తున్నాము: కఠిన చట్టపరమైన చర్యలు: అక్రమ కరెంట్ తీగల వల్ల ఎవరికైనా ప్రాణనష్టం సంభవిస్తే, సదరు భూ యజమానిపై కనెక్షన్ పెట్టిన వ్యక్తిపై నేరపూరిత మానవహత్య (కల్పబుల్ హోమిసైడ్ ) కింద కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. నిరంతర తనిఖీలు పోలీస్ మరియు విద్యుత్ శాఖ (ట్రాన్సకో ) అధికారులు సంయుక్తంగా పొలాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తారు.అక్రమ కనెక్షన్లు గుర్తిస్తే విద్యుత్ చట్టాల ప్రకారం భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదు.

**ప్రత్యామ్నాయాలు ఎంచుకోండి:** జంతువుల నుండి పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం అనుమతించిన సోలార్ ఫెన్సింగ్ (తక్కువ వోల్టేజ్), నైలాన్ నెట్లు లేదా ఇతర సురక్షితమైన పద్ధతులను పాటించాలి గానీ, నేరుగా విద్యుత్ తీగలను పెట్టకూడదు.?ప్రాణం అనేది ఎంతో విలువైనది. కేవలం పంటను కాపాడుకోవడం కోసం తోటి మానవుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని,కోరుతున్నామునిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టం తన వంతు కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరిస్తున్నాము. ఇలాంటి అక్రమ విద్యుత్ కనెక్షన్ల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే మందమర్రి పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా డయల్ 100 కి గానీ సమాచారం అందించాల్సిందిగా కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతయాని మందమర్రి ఎస్సై జి నరేష్ తెలిపారు.



# ఉచిత పత్తి విత్తన పంపిణీ కార్యక్రమం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జులై 2**

జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను అందించాలని భావించి వానకాలం 2026 నుండి మంచిర్యాల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు దీనిలో భాగంగా ఈరోజు సుమారు 30 మంది రైతులకు ఒక్కొక్కరికి రెండున్నర ఎకరాలకు గాను ఉచితంగా పత్తి విత్తనాలను అందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సహకార సంఘం బెల్లంపల్లి చైర్మన్ పాల్గొని ఏ డి ఏ రాజా నరేందర్ తో కలిసి రైతులకు ఉచిత పత్తి విత్తన ప్యాకెట్లను పంపిణీ చేశారు తర్వాత పాల్గొన్న రైతుల ఉద్దేశించి బెల్లంపల్లి ఏడిఏ రాజా నరేందర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్ ఎఫ్ ఎస్ ఎం లో భాగంగా ప్రతి పంటను ప్రోత్సహిస్తూ ఎక్కువ దిగుబడులు సాధించే విధంగా రైతులను చైతన్యపరచాలని సంకల్పంతో ఈ కొత్త పథకాన్ని ప్రారంభించినట్టు తెలిపారు దీంట్లో అధిక సాంద్రత పత్తి సాగు విధానాన్ని వివరించి రైతులు అవలంబించాలని కోరారు మరికొందరు రైతులు దగ్గరగా పత్తి పంటను విత్తుకునే విధానాన్ని కూడా పాటించాలని వివరించారు అనంతరం బెల్లంపల్లి వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఈ నూతన పత్తి సాగు విధానాన్ని అవలంబిస్తూ తక్కువ కాలంలో ఎక్కువ పంటను పొందవచ్చని తెలిపారు. సహకార సంఘ చైర్మన్ సిద్ధ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతంగా ఉండి రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని ఇప్పటికీ పత్తి పంట ఎత్తుకొని రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమానికి సబ్ అధ్యక్షత కన్నాల సర్పంచ్ నేతరి మల్లమ్మ,వహించి ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని కోరారు అనంతరం అంకుశం సర్పంచ్ చంద్రవేల్లి సర్పంచ్ పెరిక పల్లి మరియు సర్పంచులు ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ తిరుపతి,గురజాల ఏ ఈ ఓ గౌసియా బేగం,మరియు రైతులు పాల్గొన్నారు



# ప్రతి గ్రామంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి

**చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ**

**కోరుట్ల జూలై 02 (ప్రజాతీర్పు)**

మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీకగా జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేసి, సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. కోరుట్ల నియోజకవర్గంలోని మెట్టుపల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన "గో టు విలేజ్--40 డేస్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రతి మాదిగ యువకుడు, కార్యకర్త కృషి చేయాలని సూచించారు.మాదిగల హక్కులు, సామాజిక న్యాయం, అభ్యున్నతి కోసం ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి, సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, మాదిగ సంఘ భవనాల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమానికి గ్రామ కన్వీనర్ బరకుంట్ల పురుషోత్తం మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్యాల భూమయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల ఇన్‌చార్జి చెప్యాల నరేష్, చెప్యాల రఘు, చెప్యాల శంకర్, తరి రవి, బి. మదన్, బి. రాజు, పి. మోహన్, బరకుంట్ల శంకర్, సీహెచ్ నరేష్, టి. చంద్రయ్య, కె. మోహన్, సీహెచ్ కిరణ్, సీహెచ్ ధర్మేందర్‌తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోండి... అభివృద్దే నా ఎజెండా

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జులై 2.**



జగిత్యాల మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయం లో గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు గురించి గత 8నెలలుగా కృషి చేస్తున్న.. కొంత ఆలస్యం కావడం వాస్తవం కాని కొందరు ఇష్టా రీతిన మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని గత ప్రభుత్వంలో పండ్ల మార్కెట్ కు వాలంతరి భూమి కేటాయించినపుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం అయినా కూడా స్థలం కేటాయింపు లో ఆలస్యం అయింది అని మీడియా మిత్రులకు అధికారులకు కూడా తెలుసు అని అన్నారు.

వాళంతరి అనేది అటానమస్ సంస్థ.

వాటర్ అండ్ ల్యాండ్ రీసెర్చ్ సంస్థ.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయం పై దృష్టి సారించాయి.అందువల్ల కెవి కి కొంత స్థలం కేటాయింపు విషయం లో ఆలస్యం అయింది. వాలాంతరి లో శాస్త్రవేత్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.కొందరు తెలిసి తెలియక మాట్లాడుతున్నారు. కేవీ తో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కూడా తక్కువ స్థలం కేటాయించారు. ఈరోజు క్యాబినెట్ లో కేంద్రీయ విద్యాలయం కి స్థలం కేటాయింపు అవుతుంది. కేవీ డిప్యూటీ డైరెక్టర్,డి ఈ ఓ కలెక్టర్ ,కేవీ కరీంనగర్ ప్రిన్సిపల్ వచ్చి పాత ఎస్పీ కార్యాలయం లో నిర్వహణకు ఆమోదం తెలిపారు. చల్గల్ లో 5ఎకరాల భూమికి కలెక్టర్ అడ్వాన్స్ పోసిషన్ ఇచ్చారు. పూర్తి స్థాయి లో కేంద్రీయ విద్యాలయం కేటాయింపులకు మాత్రం క్యాబినెట్ ఆమోదం కావాలని తెలిసి ,మంత్రి గారు కూడా క్యాబినెట్ లో ఆమోదం కోసం ప్రయత్నం చేస్తామని నాతో చెప్పారు. విమర్శ అనేది నిర్మాణాత్మకం గా ఉండాలి. కేంద్రీయ విద్యాలయం కోసం నేను చేసిన ప్రయత్నం ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు.దళితుడు మంత్రిగా ఉండడం సీనియర్ నాయకునికి ఇష్టం లేదు.అందువల్లనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సర్కార్ ను దింపుతాం అని అంటున్నారు.నాకు మంత్రి అయ్యే అర్హత ఉంది అని అంటున్నారు. జగిత్యాల అభివృద్ది కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ విశేష కృషి చేస్తున్నారు. చల్గల్ లో 7ఎకరాలు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ,కేంద్రీయ విద్యాలయం 5ఎకరాలు 50కోట్ల విలువైన రాష్ట్ర స్థలం కేటాయించడం జరిగింది అన్నారు. మంత్రులు,ఎంపీ తో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అని,చల్గల్ లో వాలాంతరిలో వ్యవసాయ అభివృద్ధి కి కేంద్ర నిధులు కోసం ఎంపీ సహకారం అవసరం. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ,మాజీ టి పి సి సి సెక్రటరీ బండ శంకర్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ముజీభ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్ ,కొత్త మోహన్, అడువల లక్ష్మణ్ ,పిప్పరి అనిత,మైనార్టీ నాయకులు చాంద్ పాషా,రేపల్లె హరి కృష్ణ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ ,కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు, క్యాడసు నవీన్ ,ప్రశాంత్ రావు, మల్లేశం గౌడ్, నలువల సురేష్ ,రాజు,యూత్ నాయకులు కత్రోజ్ గిరి ,శరత్ రావు,ముకేష్ ఖన్నా, సాయి, చెట్టే భార్గవ్ , దయాళ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా బోనాల శంకర్

**కూకట్పల్లి, జూన్ 02(ప్రజాతీర్పు)**



కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి యువతలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోనాల శంకర్‌ను తాజాగా కైతలపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించింది. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రతి ఉద్యమంలో ముందుండే నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బోనాల శంకర్ నియామకం ద్వారా కైతలపూర్ డివిజన్‌లో పార్టీ సంస్థాగతంగా మరింత బలపడుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. స్థానిక సమస్యలపై ప్రజల తరఫున పోరాడుతూ, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని నాయకులు పేర్కొంటున్నారు. త్వరలో డివిజన్ స్థాయిలో బూత్ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.



## రేషన్, ఉపాధి, డబుల్ బెడ్‌రూమ్ కాలనీ కోరుతూ...

- ప్రజావాణిలో చైర్మన్ చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేసిన దివ్యాంగుల సంఘాల నాయకులు

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) జూలై, 2:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం బేగంపేటలోని ప్రజాపాలన భవనంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులు నాయకులు వికలాంగులకు డబుల్ బెడ్‌రూమ్ కాలనీ ఏర్పాటు చేయాలని కొరుత్న.. తెలంగాణ స్టేట్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా నిరుపేద కడు బీద దివ్యాంగులకు, తరతరాలుగా బీదరికం అనుభవిస్తున్న దివ్యాంగులకి రేషన్ కార్డులు, అంతోదయ కార్డులు మంజూరు చేయాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో ప్రత్యేకంగా దివ్యంగులకు కాలనీ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఎమ్మెల్సీ చిన్నారెడ్డి వినతి స్వీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు వేణు గౌడ్, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు జేఏసీ నాయకుడు మొక్క ఉపేందర్, మరుగుజ్జుల సంఘం సైదులు యాదవ్, డాక్టర్ అశోక్, ధనమ్మ, ఇందిరా, అరుణ, గణిత, సమీనా, తాజ్, భువనేశ్వరి పాల్గొన్నారు.



## మంథని ప్రభుత్వ లైబ్రరీలో కనీస వసతులు కరువు..

బిజెపి నాయకుల ఆగ్రహం

**మంథని, జూలై-02 (ప్రజాతీర్పు)**

మంథని ప్రభుత్వ గ్రంథాలయాన్ని బిజెపి మంథని టౌన్ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. లైబ్రరీలో గత రెండు నెలలుగా లైబ్రేరియన్ లేకపోవడం, కంప్యూటర్లు పనిచేయకపోవడం, విద్యార్థులకు సరిపడా కూర్చునే స్థలం లేకపోవడం, కోరిన పుస్తకాలు, జర్నల్స్ అందుబాటులో లేకపోవడం, ఇంగ్లీష్ పత్రిక కూడా లేకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. లైబ్రరీ పరిసరాలు పిచ్చిమొక్కలు, చెత్తతో నిండిపోయి నిర్వహణ లోపించిందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి ఆధునిక సౌకర్యాలతో కొత్త గ్రంథాలయ భవనం నిర్మించాలని, పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## మంథని ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిసిహెచ్‌ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్

**మంథని, జూలై-02 (ప్రజాతీర్పు)**

మంథని ప్రభుత్వ సామాజిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని గురువారం డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పేషెంట్ అటెండర్స్ ను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్స్ తనిఖీ చేసి అనంతరం ప్రతి ఒక్కరు తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రతి వార్డును తిరిగి టాయిలెట్స్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సిబ్బందికి తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పేషెంట్లకు మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా రక్త పరీక్షల నిమిత్తం 20 రూపాయల సంబంధించి వసూలు చేయడం జరుగుతుందని దాని గురించి కలెక్టర్ తో మాట్లాడి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ఆసుపత్రిని పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి మంథని ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందజేస్తామని జిల్లా సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. వారి వెంట డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, ఆసుపత్రి ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ అమల అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూలై 02**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాశీతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# బీఎల్‌వో విధులతో అంగన్వాడీలపై భారం

- అదనపు పనులతో తీవ్ర ఇబ్బందులు.. హామీలు అమలు చేయాలని డిమాండ్.
- రూ.18 వేల వేతనం, బకాయి భత్యాలు చెల్లించాలని ఉన్నికృష్ణన్, సునీత విజ్ఞప్తి.
- అదనపు విధులు తగ్గించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి.

**మేడ్చల్ మల్కాజ్గిరి ,జులై 2. ( ప్రజాతీర్పు )**



అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లపై ప్రభుత్వం అదనపు విధుల భారం మోపడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి కె.ఉన్నికృష్ణన్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు జి.సునీత అన్నారు. అంగన్వాడీ సిబ్బందికి అప్పగించిన బీఎల్‌వో విధులను తగ్గించి, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, శిశు సంక్షేమ శాఖ అధికారి శారదకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, ప్రజల నుంచి తగిన సహకారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వలస వెళ్లిన ఓటర్ల వివరాల సేకరణ, ఫారాల పంపిణీ, సేకరణ, స్కానింగ్, ఆన్‌లైన్ నమోదు వంటి పనులతో ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాజకీయ ఒత్తిళ్లు, వేధింపులు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రీ-స్కూల్ విద్య, చిన్నారుల పోషణ, గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తూనే మరోవైపు పల్స్ పోలియో, వివిధ శాఖల సర్వేలు, సమావేశాలు, నివేదికల తయారీ వంటి పనులు అప్పగించడం వల్ల కేంద్రాల నిర్వహణపై ప్రభావం పడుతోందన్నారు. కేవలం రూ.13 వేల గౌరవ వేతనంతో అన్ని శాఖల పనులు చేయించడం అన్యాయమని విమర్శించారు. అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని, వేతనాలను సకాలంలో చెల్లించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలని, మూడేళ్లుగా బకాయిపడ్డ బీఎల్‌వో భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయడంతో పాటు అంగన్వాడీ సిబ్బందిని ఐసీడీఎస్ సేవల నిర్వహణకే పరిమితం చేసి ఇతర శాఖల అదనపు విధులను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి చిన్నారులకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



## రాయితీపై పత్తి, కంది విత్తనాల పంపిణీ..

- రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి..
- మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ

**హుస్నాబాద్, జూలై 02 ప్రజా తీర్పు**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ రైతు వేదికలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై కంది, పత్తి విత్తనాలను పంపిణీ చేసింది. మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ మాట్లాడుతూ హుస్నాబాద్ మండల రైతులకు రాయితీపై కంది, పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంది విత్తనాల కిలో ధర రూ.130 కాగా, ప్రభుత్వ సబ్సిడీతో రైతులు కేవలం రూ.100 మాత్రమే చెల్లించి పొందవచ్చని పేర్కొన్నారు. అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుకు అనువైన నూజివీడు సీడ్స్‌కు చెందిన 'అర్మిత' రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయాలంటే ఎకరాకు ఆరు ప్యాకెట్ల విత్తనాలు అవసరమవుతాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని రైతులకు సూచించారు. సబ్సిడీ విత్తనాలు కావాలనుకునే రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంబంధిత క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈవోలు) సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్న రాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించి మెరుగైన దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలను పాటించి పంటల సాగులో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జి. వెంకటశివరాం, కె. విజయ్, రైతులు గుర్రాల సంజీవరెడ్డి, గంగం సుధాకర్ రెడ్డి, ఓరుగంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ నుంచి పెట్రోల్ దిగుమతి

రష్యాలోని చమురు రిఫైనరీలపై ఉక్రెయిన్ నెలల తరబడి జరుపుతున్న దాడులతో చమురు సంక్షోభంలో చిక్కుకున్న రష్యా భారత్ నుంచి పెట్రోల్ దిగుమతి చేసుకోవడానికి సిద్ధపడుతున్నట్లు రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్ దాడులు రష్యాలో తీవ్ర చమురు సంక్షోభాన్ని సృష్టించి దేశంలోని 11 టైమ్ జోన్‌లు అంతటా రేషనింగ్, వాహనదారులకు సరఫరా కొరతకు దారితీశాయి. ప్రజలు గ్యాస్ స్టేషన్ల వద్ద బారులుతీరి నిలబడటం, పెట్రోల్ ధరలలో రికార్డు స్థాయి పెరుగుదల వంటి ప్రభావాలు కనిపిస్తున్నాయి.

## భీమ్‌రాజ్‌పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

- 38 మంది ఆపరేషన్‌కు ఎంపిక




**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూలై 02**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం భీమ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. గొల్లపెల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

### ఘనంగా ప్రారంభం...

గ్రామ ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఈ కంటి వైద్య శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఈ మహత్కార్యాన్ని చేపట్టినట్లు తెలిపారు.

### 38 మంది ఆపరేషన్‌కు ఎంపిక

ఈ శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన 72 మంది బాధితులకు రేకుర్తి కంటి ఆసుపత్రి నిపుణులు అధునాతన పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో తీవ్ర కంటి సమస్యలతో బాధపడుతూ, శస్త్రచికిత్స అవసరమున్న 38 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వీరికి అక్కడ ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందులు, కళ్ళజోళ్ళు మరియు భోజన, రవాణా వసతులను లయన్స్ క్లబ్ వారు పూర్తి ఉచితంగా సమకూరుస్తున్నారు.

### అన్నదాన కార్యక్రమం

శిబిరానికి విచ్చేసిన రోగులకు, వారి అటెండర్లకు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు చూపునిచ్చే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్న ప్రముఖులు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, లీడ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ తాడూరి శ్రీనివాస ఆచార్య, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు సింగారపు దొంగయ్య, కంది స్వామి, రేవల్లే సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన నరేందర్, మల్టీపర్పస్ వర్కర్ కంది గంగాధర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# పామాయిల్ తోటలతో సిరుల పంట

- వరిని వీడి పామాయిల్ వైపు మళ్లాలి
- రైతులకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపు, 35 ఏళ్ల పాటు స్థిర ఆదాయం

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 2**



రైతులు వరి సాగుకు స్వస్తి పలికి, రాబోయే రోజుల్లో లాభసాటిగా ఉండే పామాయిల్ తోటల వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. సూర్యాపేట మండలంలో కాసరాబాద్ లోని ఆయిల్ పామ్ పంటలను కలెక్టర్ పరిశీలించి పామాయిల్ సాగు చేస్తున్న మల్లేష్ అనే రైతుతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పామాయిల్ తోటలు రైతులకు సిరుల పంటగా మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు మేలు చేసే పంటల్లో పామాయిల్ అత్యుత్తమమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. వరి సాగుతో పోలిస్తే ఇందులో పెట్టుబడి భారం చాలా తక్కువని తెలిపారు. ఒక్కసారి ఈ తోటను నాటితే నాలుగు సంవత్సరాల నుంచి మొదలై ఏకంగా 30 సంవత్సరాల వరకు రైతులకు స్థిరమైన, అధిక ఆదాయం లభిస్తుందని ఆయన వివరించారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు 70 శాతం నుండి 90 శాతం వరకు భారీ సబ్సిడీని అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న ఈ అద్భుతమైన సదుపాయాలను, రాయితీలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోట నాటిన మొదటి నాలుగు సంవత్సరాల వరకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. పామాయిల్ తోటల్లో మొదటి మూడు సంవత్సరాల వరకు మొక్కలు పెరిగే లోపు రైతులు వివిధ అంతర పంటలను సాగు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఇందులో కోకో, వక్క మిరియాలు,తమలపాకు వంటి వివిధ రకాల అంతర పంటలను బహుళ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. మూడున్నర ఏళ్ల తర్వాత పామాయిల్ ద్వారా ప్రధాన ఆదాయం రావడం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య ,జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య, వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ , వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తయ్య,సూర్యాపేట డివిజన్ ఉద్యాన అధికారి కట్ట. స్వాతి,ఉద్యాన విస్తరణ అధికారులు యారాల సుధాకర్ రెడ్డి, రంగు ముత్యం రాజు, వంగూరి అనిల్,ఆయిల్ ఫెడ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నిమ్మ గోపికృష్ణ , ఫీల్డ్ ఆఫీసర్ భవిష్య ,రైతులు వెదిరే లక్ష్మీ నరసింహారెడ్డి,కిషన్ రెడ్డి, ఆశబోయిన మల్లేష్ ,బొమ్మగాని సైదులు ,రామకృష్ణ ,తన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి

- విద్యార్థుల భద్రత కోసం అధికారులకు తల్లిదండ్రుల వినతి
- అధిక సంఖ్యలో విద్యార్థుల తరలింపు, భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**నర్సంపేట జూలై 2 ప్రజా తీర్పు**



నర్సంపేట: నర్సంపేట పట్టణం మరియు నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో విద్యార్థుల భద్రతను విస్మరిస్తున్నారని ఆరోపిస్తూ, తల్లిదండ్రుల తరఫున సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. స్కూల్ బస్సుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించడం, చిన్నారులను నిలబెట్టి ప్రయాణం చేయించడం వంటి చర్యలు వారి ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు సక్రమంగా లేకపోవడం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వంటి భద్రతా పరికరాలు లేకపోవడం లేదా పనిచేయని స్థితిలో ఉండడం, సీసీ కెమెరాలు, జీపీఎస్, స్పీడ్ గవర్నర్ వంటి తప్పనిసరి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయకపోవడం వంటి లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే చిన్నారులను బస్సు అటెండర్ లేదా మహిళా సహాయకురాలు లేకుండానే తరలిస్తున్నారని, వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, బీమా, అనుమతులు వంటి చట్టబద్ధ పత్రాలపై కూడా అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా కొంతమంది డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. నర్సంపేట పట్టణం మరియు నియోజకవర్గంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా పలు పాఠశాలలు ప్రధాన రహదారుల పక్కనే ఉండడంతో విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా అక్షర పాఠశాల వద్ద మెయిన్ రోడ్డుపైనే స్కూల్ బస్సులు నిలిపివేయడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంటోందని తెలిపారు. కాబట్టి ప్రధాన రహదారులపై స్కూల్ బస్సుల నిలుపుదలను నియంత్రించడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో సేఫ్టీ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, ఇతర రోడ్డు భద్రతా ఏర్పాట్లు వెంటనే చేయాలని కోరారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ అంశాన్ని అత్యవసరంగా పరిశీలించి, సమగ్ర తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు అధికారులను కోరారు.



## లీడ్ లైబ్రరీలో ఘనంగా డాక్టర్స్ డే

**నర్సంపేట జూలై 2 ప్రజా తీర్పు**

నర్సంపేటలోని లీడ్ లైబ్రరీలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విక్రమ్, రమ్య, ప్రసన్నలను శాలువాలు కప్పి, పుస్తకాలు, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లీడ్ గ్రంథాలయ నిర్వాహకులు కాసుల రవికుమార్, శోభారాణి మాట్లాడుతూ, సమాజ ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమ జీవితాలను అంకితం చేస్తున్న వైద్యులు నిజమైన సేవామూర్తులని కొనియాడారు. వైద్యుల సేవలను గుర్తుంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, పరిశుభ్రత, క్రమశిక్షణ, సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుతో పాటు మంచి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సందేశమిచ్చారు. డాక్టర్స్ డే ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం శ్రమించే వైద్యుల సేవలను స్మరించుకోవడానికే ఈ రోజును జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీజేపీ పార్టీలో చేరిక

**నర్సంపేట జూలై 2 ప్రజా తీర్పు**

నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం,మహ్మదాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికుడుతాల నగేష్ బీజేపీ సీనియర్ నాయకులు బూర్ల రవి ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు నెదురు రాజేందర్ అధ్యక్షతన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా లిరాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది ,మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మదాపురం సొసైటీ వైస్ చైర్మన్ పాలడుగుల జీవన్, గోగుల రాజీ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మూడో రౌండ్‌కు స్వియాటెక్, జొకో



డిఫెండింగ్ చాంపియన్ ఇగా స్వియాటెక్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో దూసుకెళ్తోంది. ప్రపంచ మాజీ నంబర్ వన్ కరోలినా ప్లిస్కోవాకు చెక్ పెట్టి మూడో రౌండ్‌లో అడుగు పెట్టింది. గురువారం రాత్రి జరిగిన రెండో రౌండ్ పోరులో మూడో సీడ్ పోలాండ్ స్టార్ 6-1, 6-3తో ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)ను వరుస సెట్లలో చిత్తు చేసింది. తొలి రౌండ్‌లో టౌన్‌సెడ్‌పై నెగ్గేందుకు చెమటోడ్చిన స్వియాటెక్ ఈ మ్యాచ్‌లో అద్భుత షాట్లతో విజృంభించింది. తొలి సెట్‌లో వరుసగా నాలుగు గేమ్స్ గెలిచి 4-0తో నిలిచిన తర్వాత వెనుదిరిగి చూడకుండా ప్లిస్కోవా పని పట్టింది.

## యాంటీబయాటిక్స్ విచ్చలవిడి వాడకం



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

జలుబు వచ్చిందా? కాస్త ఒళ్లు వెచ్చబడిందా? గొంతులో గిలగిలలాడుతోందా? మన తెలుగు ఇళ్లలో వెంటనే గుర్తొచ్చే అపర మేధావి ఆలోచన ఒకటి ఉంటుంది. డాక్టర్ దగ్గరకు వెళ్తే ఫీజు దండగ, టైం వేస్ట్ అనుకుంటూ టక్కున వీధి చివర ఉన్న మెడికల్ షాపునకు పరిగెత్తడం! భయ్యా, కిందటి సారి వాడిన ఆ ఎర్రటి మాత్ర ఒకటి ఇవ్వవా అంటూ నోటికొచ్చిన పేరు చెప్పి యాంటీబయాటిక్స్ కొనేస్తుంటారు. ఏ జబ్బుకు ఏ మందు వాడాలో కనీస అవగాహన లేకుండా, సొంత వైద్యంతో యాంటీబయాటిక్స్‌ను మింగేయడం ఇవాళ మన సమాజంలో ఒక ఫ్యాషన్‌గా, అలవాటుగా మారిపోయింది. కానీ, పైకి అమాయకంగా కనిపించే ఈ అలవాటు, మన భవిష్యత్తు తరాల పాలిట ఒక తీరని శాపంగా, పెను ప్రమాదంగా మారుతోందని ఎంతమందికి తెలుసు? చాలామంది యాంటీబయాటిక్స్‌ను అన్ని రోగాలనూ నయం చేసే ఒక సర్వరోగ నివారిణిగా, మ్యాజిక్ మాత్రగా భావిస్తారు. కానీ వాస్తవం అది కాదు! బ్యాక్టీరియా వల్ల శరీరంలో వచ్చే ఇన్ఫెక్షన్లను తుడిచిపెట్టడానికి మాత్రమే ఈ మందులను శాస్త్రవేత్తలు సృష్టించారు. వైరస్ల వల్ల వచ్చే సాధారణ జలుబు, ఫ్లూ, దగ్గు వంటి సమస్యలపై ఇవి పైసా ప్రభావం చూపవు. అయినా సరే, సమాజంలో అవగాహన లేమితో వీటిని మింగేయడం శాస్త్రీయంగా తీవ్రమైన తప్పిదమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన సమాజంలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగం నాలుగు ప్రధాన రూపాల్లో చాపకింద నీరులా విస్తరిస్తోంది. డాక్టర్ చీటీ (ప్రిస్క్రిప్షన్) లేకుండా నేరుగా మందుల దుకాణాల్లో కొనుగోలు చేయడం. డాక్టర్ ఐదు లేదా ఏడు రోజులు మందులు వాడమని చెబితే, రెండు రోజుల్లో కాస్త ఉపశమనం కలగగానే కోర్సును మధ్యలోనే ఆపేయడం. పశుపోషణ, కోళ్ల ఫారాలు, వ్యవసాయ రంగాల్లో జీవాలు త్వరగా పెరగడం కోసం అవసరానికి మించి యాంటీబయాటిక్స్ వాడటం. కొన్నిసార్లు ఆసుపత్రుల్లో కూడా వైద్యులు ముందుజాగ్రత్త చర్యగా అవసరం లేకపోయినా వీటిని రోగులకు సిఫార్సు చేయడం. ఈ విచ్చలవిడి దుర్వినియోగం వల్ల పుట్టుకొచ్చిన ఒక భయంకరమైన రాక్షస రూపమే "యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్" మనం పరిమితికి మించి యాంటీబయాటిక్స్ వాడినప్పుడు, మన శరీరంలోని బ్యాక్టీరియాలు ఆ మందులను తట్టుకునేలా తమ జన్యురూపాన్ని మార్చుకుని, మరింత బలపడతాయి. అంటే, ఒకప్పుడు ఒక చిన్న మాత్రతో నయమైన ఇన్ఫెక్షన్, ఇప్పుడు ఎంతటి శక్తివంతమైన మందు వేసినా లొంగకుండా మొండిగా మారిపోతుందన్నమాట. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఈ పరిణామాన్ని మానవాళికి పొంచి ఉన్న అతిపెద్ద ముప్పుగా ప్రకటించింది. ఈ విధంగా మందులకు లొంగని బ్యాక్టీరియాలను వైద్యభాషలో సూపర్‌బగ్స్ అంటారు. ఇవి గనుక విజృంభిస్తే, భవిష్యత్తులో చిన్నపాటి న్యుమోనియా లేదా సాధారణ శస్త్రచికిత్సలు కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అనవసరంగా యాంటీబయాటిక్స్ మింగడం వల్ల కేవలం రోగకారక క్రిములే కాదు, మన శరీరంలో జీర్ణక్రియకు సహాయపడే మేలు చేసే మిత్ర బ్యాక్టీరియాలు కూడా సర్వనాశనమవుతాయి. దీనివల్ల తీవ్రమైన జీర్ణకోశ సమస్యలు, రోగనిరోధక శక్తి క్షీణించడం వంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. అంతేకాకుండా, భవిష్యత్తులో ప్రాణాపాయ స్థితిలో నిజంగా యాంటీబయాటిక్స్ అవసరమైనప్పుడు, సదరు మందులు మన శరీరంపై అస్సలు పనిచేయవు. ఇది చికిత్సను మరింత క్లిష్టతరం చేస్తుంది. ఈ రెసిస్టెన్స్ వల్ల రోగాలు త్వరగా నయం కావు. ఫలితంగా ఆసుపత్రుల్లో ఎక్కువ రోజులు గడపాల్సి వస్తుంది. సాధారణ మందులు పనిచేయవు కాబట్టి, అత్యంత ఖరీదైన, హై-డోస్ మందులను వాడాల్సి వస్తుంది. ఇది మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేస్తుంది. దేశ ఆరోగ్య రక్షణ వ్యవస్థపై కూడా ఇది మోయలేని భారంగా మారుతుంది. ఈ విపత్కర పరిస్థితిని అరికట్టడానికి యుద్ధప్రాతిపదికన కొన్ని కీలక చర్యలు చేపట్టాలి. ప్రిస్క్రిప్షన్ లేనిదే యాంటీబయాటిక్స్ అమ్మకూడదనే నిబంధనను ఫార్మసీలు కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. వైద్యులు కూడా కేవలం అవసరమైనప్పుడు, నిర్ధారణ పరీక్షల తర్వాతే యాంటీబయాటిక్స్ రాసే సంస్కృతిని అలవర్చుకోవాలి. పాఠశాలలు, ప్రసార మాధ్యమాలు, సామాజిక అవగాహన సదస్సుల ద్వారా యాంటీబయాటిక్స్ సరైన వాడకంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. పశుసంవర్ధక, కోళ్ల ఫారాల రంగాల్లో యాంటీబయాటిక్స్ వాడకంపై కఠినమైన ఆంక్షలు విధించాలి. యాంటీబయాటిక్స్ అనేవి సైన్స్ మానవాళికి ప్రసాదించిన అద్భుతమైన సంజీవని లాంటివి. వాటిని అమూల్యమైన వరంలా కాపాడుకోవాల్సింది పోయి, ఇష్టమొచ్చినట్లు వాడితే భవిష్యత్తులో ఒక చిన్న గాయానికి కూడా ప్రాణాలు కోల్పోయే చీకటి రోజుల్లోకి మనం వెళ్ళిపోతాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు. సొంత వైద్యానికి స్వస్తి పలుకుదాం, డాక్టర్ సలహా మేరకే మందులు వాడుదాం. ఇవాళ మనం చూపే విచక్షణే రేపటి తరం భవిష్యత్తుకు రక్షణ కవచం. అవగాహనతో కూడిన వాడకమే ఆరోగ్యానికి అసలైన శ్రీరామరక్ష అనే నినాదాన్ని ప్రతి ఇంటికీ చేరవేద్దాం!

## రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి

- మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు - కలెక్టర్ ప్రతిమ సింగ్

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట ) జూలై 2**



మెదక్ జిల్లాలో యూరియా సరఫరా పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్ మరియు మార్క్ ఫెడ్ లో 3617 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ కలదన్నారు. ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు 53,297 రైతులు 5706 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.



## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ఏ బి ఎస్ ఎఫ్. ఏ ఎఫ్ బి ఎస్

**నర్సంపేట జూలై 2 ప్రజా తీర్పు**

నర్సంపేట: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ , ఏ బి ఎస్ ఎఫ్. ఏ ఐ ఎఫ్ డి ఎస్. సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట మండల విద్యాధికారి ( ఎం ఈ ఓ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీఆర్పీ భరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, . ఏ ఐ ఎఫ్ డి ఎస్. జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజ్ మాట్లాడుతూ, నర్సంపేట పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ××, మెడికల్ ఫౌండేషన్, పాఠ్యపుస్తకాల పేర్లతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల పేర్ల ముందు "టెక్నో", "డిజి", "ఐఐటీ" వంటి పదాలను ఉపయోగించరాదని, అయినప్పటికీ కొన్ని పాఠశాలలు ఇష్టానుసారంగా అలాంటి పేర్లను కొనసాగిస్తూ తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. ఈ విషయాన్ని పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో విద్యార్థుల సామర్థ్యానికి మించి అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించి రవాణా చేస్తున్నారని, ఇది విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత హరీష్ రావు వారికి వినతి

- విషయము: బీసీ డిక్లరేషన్ అమలుకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 02**



కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వస్తే ఈ క్రింది అంశాలను అమలు చేస్తామని ఇచ్చిన హామీపై తమరు అసెంబ్లీలో నిలదీయాలని కోరుతున్నాం. 1 మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మ జ్యోతిబాపూలే పేరుతో బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని 2 స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి వాటిని ఖ ఎ ష స గ్రూపులుగా వర్గీకరిస్తామని 3 ప్రభుత్వ టెండర్లు సివిల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని 4 బీసీ కార్పొరేషన్ ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ అలాగే పది లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని 5 బీసీ విద్యార్థుల ఉన్నత విద్యకై ఎలాంటి పూసికత్తులేని పది లక్షల రుణాలు అందిస్తామని 6 జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని 7 ఐదేళ్లలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ తీరా అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు అవుతున్న ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని చేసిన పాపన పోలేదు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ను అమలు చేసే విధంగా బిఆర్ఎస్ పార్టీ పలు ఆందోళనలు చేపట్టాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్, బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాచర్ల సదానందం, నాయకులు కంపరి వేణుగోపాల్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కాప్రా తహసీల్దార్ మతీన్

**(వినోద్, ప్రజా తీర్పు, జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా ) జూలై 02**



కాప్రా, దమ్మాయిగూడ జవహర్‌నగర్, నాగారం మరియు వాటి పరిసర ప్రాంతాల పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) నిర్వహించబడుతోందని కాప్రా తహసీల్దార్ మతీన్ తెలిపారు. ?ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎన్నికల అధికారులు ప్రతి ఓటరు ఇంటిని సందర్శించి, వారికి కావలసిన వివరాలను సేకరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ సజావుగా సాగడానికి ఓటర్లందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ?సిద్ధంగా ఉంచుకోవాల్సిన పత్రాలు: ఇంటింటి సర్వే సమయాల్లో ఓటర్లు తమ వెంట ఈ క్రింది ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తహసీల్దార్ సూచించారు: ?2002 మరియు 2025 నాటి ఓటరు గుర్తింపు కార్డులు (ఓటర్ ఐడి ) ఆధార్ కార్డ్ (ఆధార్ కార్డు ) ?డ్రైవింగ్ లైసెన్స్ (డ్రైవింగ్ లైసెన్స్ ) ?కుల ధృవీకరణ పత్రం (క్యాస్ట్ సర్టిఫికెట్ ) మరియు ప్రభుత్వంచే జారీ చేసిన పత్రాలు. ?అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక ముమ్మర సవరణ (సర్ ) సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని తహసీల్దార్ మతీన్ ప్రజలను అభ్యర్థించారు.
? బైట్: కాప్రా తాసిల్దార్ మతిన్

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020